జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించగలరు
9000621111, 9440137451

సంపుటి 15 సంచిక 225 విశాఖపట్నం ఆదివారం 01 మే 2022 8 పేజీలు వెల : 5.00



# 16 రాష్ట్రాల్లో విద్యుత్ కోతలు..

- దేశవ్యాప్తంగా ఆరేళ్ల తరువాత తీవ్ర విద్యుత్ కొరత
- తొమ్మిదేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్న బొగ్గు నిల్వలు
- పలు రాష్ట్రాల్లో 2 గంటల నుంచి 8 గంటల వరకు కరెంటు కోత
- మన రాష్ట్రంలో 230 మిలియన్ యూనిట్లకు తగ్గని డిమాండ్
- వ్యవసాయ విద్యుత్ వినియోగం కాస్త తగ్గినా ఎండలతో పెరిగిన గృహ వినియోగం
- బహిరంగ మార్కెట్‌లో అధిక ధర చెల్లించి 32.73 మిలియన్ యూనిట్ల కొనుగోలు

అమరావతి: విపరీతమైన వేడిగాలులు ఉక్కపోతతో ఆరేళ్ల తరువాత యావత్ దేశం తీవ్ర విద్యుత్ కొరత ఎదుర్కొంటోంది. బొగ్గు నిల్వలూ తొమ్మిదేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం.. దేశంలో పీక్%--%పవర్ డిమాండ్ గురువారం గరిష్ట స్థాయికి చేరుకుంది. వచ్చే నెలలో ఇది 8 శాతం వరకు పెరగనుంది. ఏప్రిల్ మొదటి 27 రోజుల్లో విద్యుత్ సరఫరా డిమాండ్ కంటే 1.88 బిలియన్ యూనిట్లు (1.6 శాతం) తగ్గింది.

**ఇదీ వివిధ రాష్ట్రాల్లో పరిస్థితి..**

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీకి విద్యుత్ సరఫరాచేసే పవర్ ప్లాంట్లలో బొగ్గు కొరత ఏర్పడే అవకాశముందని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేసింది. ఢిల్లీ విద్యుత్ శాఖ మంత్రి సత్యేందర్ జైన్ చెప్పినదాని ప్రకారం.. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు చెందిన దాద్రీ–2, ఝుజ్జర్ (ఆరావళి) పవర్ ప్లాంట్లలో బొగ్గు కొరత ఏర్పడింది. దాద్రీలో ఒక రోజుకు మాత్రమే నిల్వలు ఉన్నట్లు ఢిల్లీ ప్రభుత్వం వెల్లడించింది. (మిగతా 2లో..)

## దేశంలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉంది

**ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్**



న్యూఢిల్లీ: దేశంలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉందన్నారు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్.. రాష్ట్రాలకు బొగ్గును సరఫరా చేసే బాధ్యత కేంద్రానిదేనన్నారు. విద్యుత్ కోతలు లేకుండా ఢిల్లీలో సర్దుబాట్లు చేశామని.. ఇకపై కుదరకపోవచ్చన్నారు కేజ్రీవాల్. పటియాలా ఘర్షణపై స్పందించిన ఆయన.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో బొగ్గు కొరత లేకుంటే ప్యాసింజర్ రైళ్లు ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు ఛత్తీస్ గఢ్ సీఎం భూపేష్ భగేల్.. చత్తీస్ గఢ్ కు 23 ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారని చెప్పారు.

## కేంద్రమంత్రి మాండవియాను కలిసిన జగన్



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయాను కలిశారు. దాదాపు అరగంటపాటు సాగిన భేటీలో ఏపీకి 13 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో నూతనంగా 13 జిల్లాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని సీఎం జగన్ కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు.

## కోర్టుల్లో స్థానిక భాషను ప్రోత్సహించాలి: మోడీ



ఢిల్లీ: న్యాయస్థానాల్లో స్థానిక భాషల వాడకాన్ని ప్రోత్సహించాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఇది న్యాయవ్యవస్థపై దేశంలోని సామాన్య పౌరులకు నమ్మకాన్ని పెంచుతుందన్నారు. 2015లో అసంబద్ధంగా మారిన సుమారు 1800 చట్టాలను తాము గుర్తించామన్నారు. వీటిలో 1450 చట్టాలను కేంద్రం రద్దు చేసింది.. కానీ రాష్ట్రాలు కేవలం 75 చట్టాలను మాత్రమే రద్దు చేశాయన్నారు. న్యాయవ్యవస్థ బలోపేతానికి మరిన్నిచర్యలు చేపడతామన్నారు. న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు మోడీ. దేశం అమృత కాలంలో ఉందని.. ఈ సమయంలో ప్రతి ఒక్కరికీ సులభంగా, సత్వర న్యాయం అందించే న్యాయవ్యవస్థ కోసం మనమంతా ఆలోచన చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశంలో న్యాయవిద్య అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్లు ఉండేలా చూడటం మనందరి బాధ్యత అన్నారు. న్యాయస్థానాల్లో స్థానిక భాషలను ప్రోత్సహిస్తే.. సాధారణ పౌరుల్లో విశ్వాసం పెంపొందించడమే కాకుండా.. న్యాయవ్యవస్థకు వారిని దగ్గర చేసినట్లు అవుతుందన్నారు. పురాతన చట్టాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశంలో న్యాయవ్యవస్థ రాజ్యాంగానికి రక్షణగా ఉంటే.. శాసనశాఖ పౌరుల ఆశయాలను ప్రతిబింబించేలా పనిచేస్తుంటుందన్నారు. ఈ రెండు అంశాల కలయిక.. భవిష్యత్?లో సమర్థవంతమైన న్యాయవ్యవస్థ కోసం బీజం వేస్తుందని మోడీ తెలిపారు. కోర్టుల్లో న్యాయ వ్యవహారాలన్నీ ఇంగ్లిష్‌లోనే జరుగుతున్నాయని, అలాకాకుండా స్థానిక భాషలకు ప్రాధాన్యమివ్వాలని ప్రధాని మోడీ సూచించారు. సామాన్యులకు చట్టంలోని చిక్కులు కూడా తీవ్రమైన అంశమని చెప్పారు. అయితే ఢిల్లీలో జరిగిన న్యాయ సదస్సుకు తెలంగాణ సీఎం కేసీఆర్ గైర్హాజరవ్వడం చర్చనీయాంశమైంది.

## టీడీపీ నేతలపై వైసీపీ గూండాల దాడి దుర్మార్గం: చంద్రబాబు



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో టీడీపీ నేతలపై వైసీపీ దాడిని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఖండించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పాల సొసైటీ ఎన్నికల్లో నామినేషన్‌కు వెళ్తున్నటీడీపీ నేతలపై వైసీపీ గూండాల దాడి దుర్మార్గమన్నారు. టీడీపీ నేత చలపతి నాయుడుపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఎన్నికలంటే వైసీపీ ఎందుకు భయపడుతోంది? అని ప్రశ్నించారు. నామినేషన్ పత్రాలు లాక్కెళ్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? అని నిలదీశారు. దాడులు చేస్తున్న వైసీపీ నేతలను కట్టడి చేయలేని పోలీసులు... నామినేషన్‌కు వెళ్తున్న టీడీపీ నేతలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని చంద్రబాబు అన్నారు.

## సంక్షేమ పథకాల్లో బీసీలే అత్యధిక లబ్ధి పొందుతున్నారు: మంత్రి రజని



గుంటూరు: సంక్షేమ పథకాల్లో బీసీలే అత్యధిక లబ్ధి పొందుతున్నారని మంత్రి విడదల రజని ఓ ప్రకటనలో తెలిపారు. 56 బీసీ కులాలకు సీఎం జగన్ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని ఆమె చెప్పారు. బీసీలకు ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవని.. అయినా టికెట్స్, పదవులు ఇచ్చారని మంత్రి రజని వ్యాఖ్యానించారు.




ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# ఏపీలో మ్రోగుతున్న డేంజర్ బెల్స్



విజయవాడ, ఏప్రిల్ 30, :విద్యుత్ కోతలు వేధిస్తున్నప్పటికీ.. ప్రత్యామ్నాయ చర్యలపై మాత్రం అధికారులు దృష్టి సారించలేకపోతున్నారు. ప్రధానంగా విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గును సమకూర్చుకోవడంలో, విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన నిధులను చెల్లించడంలో ఇంధనశాఖ అధికారులు విఫలమౌతున్నారు. ఈ నేపథ్యంలోనే డబ్బులు ఇవ్వకపోతే బొగ్గు సరఫరా నిలిపివేస్తామంటూ సింగరేణి, మహానంది యాజమాన్యాలు హెచ్చరికలు చేస్తుంటే, లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద నగదు చెల్లింపులు జరగకపోతే విద్యుత్ సరఫరా ఆపివేస్తామంటూ ఎన్‌టిపిసి కూడా తాఖీదులు పంపిస్తోంది. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా ఉన్నా, ఆ డిమాండ్‌ను అందుకునే ముందస్తు ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయలేదు. ఫలితంగా ప్రజలు అప్రకటిత విద్యుత్ కోతలతో సతమతమవుతున్నారు. కనీసం రెండు నెలలకు సరిపడా బొగ్గును నిల్వ ఉంచుకోవలసి ఉండగా ఆ దిశలో కూడా చర్యలు తీసుకోలేదు. అందువల్లనే బొగ్గు కంపెనీలకు పెద్ద మొత్తంలో బకాయిలు పడిపోయింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రతి నెలా బొగ్గు కోసం చెల్లించాల్సిన బకాయిలపై రాష్ట్ర ఇంధనశాఖకు లేఖలు వస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ బకాయిలు సకాలంలో చెల్లించలేకపోతున్నారు. తాజా వివరాల మేరకు ఒక్క మహానంది కోల్ సంస్థకే 401 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. దీనిపై నిధులు కావాలని పదేపదే ఆర్థికశాఖను ఇంధన శాఖ అధికారులు కోరుతున్నప్పటికీ నిధుల కేటాయింపులు జరగడం లేదు తాజాగా ఎన్‌టిపిసి కూడా బకాయిలపై లేఖలు రాసింది. రాష్ట్ర పవర్ కోఆర్డినేషన్ సంస్థ నుంచి రూ. 1109 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఇందులో రూ. 355 కోట్లు ఇప్పటికే ఓవర్‌డ్యూస్‌గా మారిపోనున్నాయి. ఈ బకాయిలను 29వ తేదీలోగా చెల్లించకపోతే నిరంతర విద్యుత్ సరఫరా కష్టమేనని ఎన్‌టిపిసి అధికారులు చెబుతున్నారు. బకాయిలు తీర్చేందుకు నిధులు అందుబాటులో లేకపోవడం వల్లనే ఎన్‌పిఏకు చివరి క్షణాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని అధికారులే అంగీకరిస్తున్నారు. అంటే ఒక నెలలో చెల్లించాల్సిన బకాయిలను మూడు నెలలకు చెల్లిస్తున్నట్లు కనిపిస్తోంది.

# మూడేళ్లుగా పరువు పోతోంది...

నెల్లూరు, ఏప్రిల్ 30, :మూడేళ్లుగా ఏపీలో పాలన ఎంత అధ్వాన్నంగా జరుగుతోందో అందరికీ తెలుసు. ఎవరిని అడిగినా.. జగన్ పాలన కష్టాలు ఏకరువు పెడతారు. అధికారపక్షం మాత్రం అలాంటిదేమీ లేదంటూ.. సంక్షేమ పథకాల పేర్లు చెప్పి సమస్యలను కప్పెడుతోంది. అయితే, వైసీపీ ఎమ్మెల్యే ఆనం రాంనారాయణరెడ్డి మాత్రం అలా కాదు. అధికార పార్టీలో ఉన్నా.. పాలనలో తప్పులను, ప్రభుత్వ పొరబాట్లను, సొంతపార్టీ నేతల ఆగడాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రజల కోసం.. లోటుపాట్లపై తన వాయిస్‌ను బలంగా వినిపిస్తూనే ఉన్నారు. తాజాగా, సీఎం జగన్‌ను తప్పుదారి పట్టిస్తున్నారంటూ వైసీపీ నేతలు, అధికారులపై మండిపడ్డారు ఆనం. ఆయన చేసిన వ్యాఖ్యలు ఏపీలో అలజడి రేపుతున్నాయి. సీఎం జగన్‌కు అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చి ఆయనతో తప్పుడు స్టేట్‌మెంట్లు ఇప్పిస్తున్నారంటూ మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో వెనుకబడ్డామని.. సమస్యలు అలాగే ఉన్నాయని విమర్శించారు. సోమశిల కాలువలు సరిగా లేవని.. చివరి వరకు నీరు పోవడం లేదని అసలు వాస్తవం చెప్పారు. మూడేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రిగా వచ్చారని.. ఆయన అయినా మాట వింటారని అనుకుంటున్నామని ఆనం అన్నారు. ముఖ్యమంత్రి మాటలను ఇక్కడి పాలకులు అబద్ధాలు చేస్తున్నారని.. నెల్లూరు, సంగం వంతెనలు ప్రారంభిస్తామంటూ అధికారులు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఆరోపించారు. నీటిపారుదలశాఖ అధికారులు సీఎంవోకి వాస్తవాలు చెప్పాలన్నారు. మూడేళ్లుగా 20 శాతం కూడా పనులు చేయలేకపోతున్నారని.. పరువుపోతోందని ఆనం ఆగ్రహం వ్యక్తం చేశారు. తన మాటలతో మేడిపండు లాంటి జగన్ పాలన డొల్లతనం పబ్లిక్‌గా బయటపెట్టారు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి.

# మసీదుల వద్ద మౌలిక సదుపాయాలు, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టండి: జిలాని మాలిక్



నరసరావుపేట. ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి):రాయలసీమ, తెలంగాణ, కోస్తాంధ్ర ప్రాంతాలలో అయా మసీదులలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ రోజున ఈద్గా నమాజ్ మరియు ప్రత్యేక ప్రార్దనలు జరుపుకొనే ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలను కల్పించాలని సమైఖ్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జెఎసి రాష్ట్ర కన్వీనర్ యస్.కె.జిలానిమాలిక్ శనివారం పేర్కొన్నారు .ప్రత్యేక నమాజ్ కు వచ్చే ముస్లిం సోదరులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఈద్గా ప్రాంతాలలో మంచినీరు, షామియానాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. చెత్త పై పన్ను వేయడంలో ఉన్న దృష్టి, చెత్త తీయడం లో దృష్టి పెట్టడం లేదని జిల్లా హెడ్ క్వార్టర్ లోనే పారిశుద్ధ్యం పర్యవేక్షణ విషయంలో ఇలాంటి దుస్థితి కనిపిస్తుంటే మిగిలిన ప్రాంతాల్లో ఏరకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు ఆయా సంఘాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల వారు, ముస్లిం సోదరులు మత సామరస్యం తెలిపేలా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం. రాజకీయాలకు,కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్నారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరూ మత సామరస్యం తెలిపేలా జరుపుకోవటం భారతదేశం ఔనత్యానికి చిహ్నమని తెలిపారు. ప్రపంచం దేశాలతో పాటు దేశంలోని, వివిధ రాష్ట్రాలలో ముఖ్యంగా పల్నాడు జిల్లాలో కరోనా కేసుల విషయంలో కోవిడ్ 19 కరోనా వైరస్ ఉధృతినీ అరికట్టడానికి కొంతమేర తగ్గటానికి కారణం ప్రకృతి సహకారం, దైవ ప్రార్థనలు, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వ్యాక్సిన్ వేయించుకోవడమే శుభ సూచకం అన్నారు.

# దీక్ష భగ్నం చేయాలనుకుంటే సామూహిక ఆత్మహత్యలే శరణ్యం



గోకవరం ప్రజాపాలన విలేఖరి ఏప్రిల్ 30 : గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలోహైపర్ విద్యుత్ లైన్ గ్రామం నడిబొడ్డున మీదగా అధికార యంత్రాంగం ప్రయత్నాలు మొదలు పెట్టడంతో ఆఖరి అస్త్రంగా గ్రామస్థులతో కలిసి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ పాఠం శెట్టి శ్రీదేవి సూర్య చంద్ర దంపతులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శనివారం మూడో రోజుకు చేరుకుంది దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నాలు మొదలు పెట్టడంతో సామూహిక ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పాఠం చెట్టి దంపతులు అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆఫ్ కిలోమీటర్ దూరం నుండి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కంపెనీకి హైపర్ విద్యుత్ అందించవలసిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి సుమారు మూడు కిలో మీటర్లకు పైగా గ్రామం నడిబొడ్డున మీదుగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం కోసం పనులు మొదలు పెట్టారు దీంతో గ్రామస్తులకు అండగా పాఠం శెట్టి దంపతులు ఉన్నతాధికారులు కలిసి సమస్యను వివరించారు అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆ వూరు గ్రామ దేవత శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆమరణ నిరాహారదీక్షకు గ్రామస్తులతో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. దీక్షకు గ్రామస్థులతో పాటు తెలుగుదేశం కాంగ్రెస్ జనసేన పార్టీ ముఖ్య నేతలు దంపతులకు మద్దతు ప్రకటించారు శనివారం దీక్ష శిబిరానికి అధికార యంత్రాంగం తరలి రావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. రాజమహేంద్రవరం ఆర్ డి ఓ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ డి ఈ తో పాటు నార్త్ జోన్ డి.ఎస్.పి కడలి వెంకటేశ్వరరావు సిఐ గోకవరం ఎస్సై తదితరులు దీక్షా శిబిరానికి చేరుకుని పాఠంశెట్టి దంపతులతో చర్చలు జరిపారు. గ్రామం నడిబొడ్డున హైపర్ విద్యుత్ లైను వేయడం అధికారులు విరమించుకోవాలని తేల్చి చెప్పారు. అలా కాని పక్షంలో ఈ దీక్షను భగ్నం చేయాలని అధికారులు ప్రయత్నాలు చేస్తే తమ వెంట ఉంచుకున్న క్రిమి సంహారక మందులను సేవించి గ్రామస్తులతో తాము ఆత్మహత్యకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# మత సామరస్యానికి, ప్రజల్లో సోదరభావం పెంచడంలో ఇఫ్తార్ విందులు దోహదపడుతాయి: ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు





గోకవరం ప్రజా పాలన విలేఖరి 30 :పవిత్ర రంజాన్ సందర్భంగా,ముస్లిం సోదరులకు ఎంపీపీ సుంకర, శ్రీవల్లి వీరబాబు,వారి సహకారంతో ఇఫ్తార్ విందును ఏర్పటు చేశారు, ఇఫ్తార్ విందు కార్యక్రమానికి,జడ్పిటిసి, దాసరి శ్రీరంగ రమేష్, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, వరసాల, ప్రసాద్, నాయకులు,కర్రీ సూరా రెడ్డి, ఎంపీటీసీ1 తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, హాజరయ్యారు. మండల కేంద్రం గోకవరం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న జామియా మసీదు లో ఎంపీపీ ఆధ్వర్యంలో రంజాన్ ఉపవాస దీక్షను పురస్కరించుకుని ఉపవాస కు లకు శుక్రవారం ఇఫ్తార్ విందు ను ఘనంగా ఏర్పాట్లు చేశారు. ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్ పి టి సి, సీనియర్ నాయకులు, మాట్లాడారు. ఎంపీపీ మాట్లాడుతూ"""" ముస్లిం సోదరులందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ సిపి పార్టీ తరపున మీరు చేసే కఠిన ఉపవాస దీక్షకు మా వంతు చిన్న సహాయంగా ఇఫ్తార్ విందు అందించడం జరిగిందని అన్నారు. నూతనంగా జామియా,మసీద్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టిన ఆలీషా ను అభినందించారు. ముస్లింల అభివృద్ధికి మా పార్టీ తరఫున అభివృద్ధికిసహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ మాట్లాడుతూ""""ముస్లింలు చేస్తున్న ఉపాధ్యక్ష దీక్షకు మా వైఎస్ఆర్ సిపి కుటుంబం తరఫున మా ఎంపిపి ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు, కుటుంబ సభ్యులు అందరూమా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ముస్లింలకు సోదరులకు కొన్ని సమస్యలు ముస్లింసోదరులు మాదృష్టికి,తీసుకురావడం జరిగింది అని అన్నారు సమస్యలు ఏవైతే ఉన్నాయో ఆ సమస్యలను గౌరవనీయులైన మా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.. ముస్లిముల అభివృద్ధికి మా పార్టీ తరఫున తమ వంతు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వరసలా ప్రసాద్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులందరికీ రంజాన్ ,శుభాకాంక్షలు తెలియజేస్తూ నెల రోజులు ముస్లిం సోదరులు ఉపవాసం చేస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ఉంటారని అన్నారు ఈ నేపథ్యంలో మా పార్టీ సభ్యులు అందరూ కలిసి ఇఫ్తార్ విందు వేడుకల్లో అందరూ,హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో.. పార్టీ నాయకులు కార్యకర్తలు జామియా మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# కాఫీ రైతులకు కానరాని ప్రోత్సాహం

విశాఖపట్టణం, ఏప్రిల్ 30,:అరకు కాఫీ అంతర్జాతీయంగా ఖ్యాతి గడించినప్పటికీ దాన్ని పండించిన గిరిజన రైతుకు మాత్రం ప్రోత్సాహం కరువైంది. మార్కెట్‌లో లభించిన గుర్తింపు, ప్రతిఫలం గిరిజనులకు దక్కడం లేదు. గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఆశించిన స్థాయిలో కాఫీ గింజలను కొనుగోలు చేయకపోవడంతో నాంది, టాటా వంటి ప్రయివేటు సంస్థలు ఏజెన్సీలో నాటుకుపోయాయి. జిసిసి కంటే కాస్త ఎక్కువ ధరను చెల్లించడంతో అత్యధిక భాగం కాఫీ గింజలు ఆ సంస్థలే కొనుగోలు చేస్తున్నాయి. ప్రయివేటు సంస్థలకు ధీటుగా ధర చెల్లించి కాఫీ గింజలు కొనుగోలు చేసి మార్కెటింగ్ చేసుకొనే అవకాశం జిసిసికి ఉన్నప్పటికీ ఆ ప్రయత్నం చేయడంలేదు. ప్రభుత్వం నుంచి సరైన సహకారం, ప్రోత్సాహం లేకపోవడంతో జిసిసి మార్కెట్ పోటీకి అనుగుణంగా ముందుకు వెళ్లలేకపోతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలోని కొయ్యూరు, అనంతగిరి, అరకు, పాడేరు, హుకుంపేట, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, జికె.వీధి, చింతపల్లి మండలాల్లోని 1.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోంది. దాదాపు 1.54 లక్షల మంది రైతులు కాఫీ పంట సాగు చేస్తున్నారు. రూ. 200 కోట్లకుపైగా విలువైన 11 వేల మెట్రిక్ టన్నుల కాఫీ పండుతోంది. దీనిలో ఈ ఏడాది రెండు వేల మెట్రిక్ టన్నుల కాఫీ గింజలు కొనుగోలు చేయాలని జిసిసి నిర్ణయించి, 627 మంది రైతుల నుంచి 2.40 కోట్ల విలువైన 135 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది. కాఫీ కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న జిసిసి మార్కెట్‌లో ప్రయివేటు సంస్థలు చెల్లించిన ధరను రైతులకు ఇవ్వలేకపోయింది. దీంతో ప్రయివేటు వ్యాపారులకు రైతులు అమ్ముకుంటున్నారు. సీజన్ అర్ధ భాగంలో పార్చ్‌మెంట్, అరబిక చెర్రీ గింజలకు జిసిసి ధర పెంచినా లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ప్రయివేటు సంస్థలు, జిసిసి చెల్లిస్తున్న ధరకు మధ్య వ్యత్యాసం ఉండడంతో జిసిసి 135 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగలిగింది. కిలో అరబిక పార్చ్‌మెంట్ కాఫీ గింజలకు ప్రయివేటు వ్యాపారులు రూ. 280 చెల్లిస్తున్నారు. ఆ ధరను జిసిసి రూ. 180 నుంచి రూ. 260 పెంచినా రూ. 20 వ్యతాసం ఉండడంతో ప్రయివేటు వ్యాపారులకే గిరిజనులు అమ్ముకున్నారు. అరబిక చెర్రీ కాఫీకి ప్రయివేటు వ్యాపారులు కిలోకు రూ. 125 చెల్లిస్తున్నారు. దీనికి తొలుత జిసిసి రూ. 75 చెల్లించి, తరువాత రూ. 110 పెంచింది. ప్రయివేటు వ్యాపార సంస్థలు చెల్లిస్తున్న ధరకు దగ్గరగా సీజన్ చివరిలో జిసిసి ధర పెంచింది. అప్పటికే ప్రయివేటు వ్యాపార సంస్థలు రైతుల నుంచి కొనుగోలు చేయడంతో జిసిసి తన లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ప్రయివేటు సంస్థలు చెల్లిస్తున్న ధరకు తగినట్లు జిసిసి ధర పెంచి చెల్లించేలా కాఫీ ఎపెక్స్ కమిటీ సీజన్ ఆరంభంలో నిర్ణయం తీసుకుంటే లక్ష్యాన్ని చేరుకున్నది.

# రోజా..డబుల్ గేమ్

తిరుపతి, ఏప్రిల 30, :కేటీఆర్ కామెంట్లు ఏపీలో కాక రేపుతున్నాయి. పక్క రాష్ట్రంలో కరెంట్ ఉండదు.. నీళ్లు ఉండవు.. రోడ్లు అధ్వానం అంటూ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో వైసీపీ నేతలు ఉలిక్కిపడ్డారు. మంత్రులంతా పోలోమంటూ కౌంటర్ ఇస్తూ డ్యామేజ్ కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. పెద్దిరెడ్డి, జోగి రమేశ్, బొత్స, రోజా.. ఇలా మంత్రులంతా ఎవరికి తోచిన బాషలో వాళ్లు మా ఏపీ గొప్ప.. అంటూ కవర్ చేస్తున్నారు. ఇక రోజా అయితే సంథింగ్ డిఫరెంట్. ఓ వైపు కరెంట్ మంటలు సెగలు పుట్టిస్తుంటే.. రోజా మాత్రం నేరుగా ప్రగతిభవన్ వెళ్లారు. సీఎం కేసీఆర్‌ను కుటుంబ సమేతంగా కలిశారు. తనకు మంత్రి పదవి వచ్చినందుకు ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కట్ చేస్తే.. ప్రగతి భవన్ నుంచి బయటకు రాగానే.. కేటీఆర్‌కు కౌంటర్ వేసి మరింత కామెడీ చేశారు. ఏపీకి వస్తే అభివృద్ధి చూపిస్తానంటూ రోజా ఆహ్వానించారు. అదేంటి.. ప్రగతిభవన్‌లో నవ్వుతూ ఫోటోలు దిగి.. బయటకు రాగానే విమర్శలా? అంటూ నెటిజన్లు రోజాను సోషల్ మీడియాలో కుమ్మేస్తున్నారు. జబర్దస్త్ కామెడీ అంటూ.. దొందు దొందేనంటూ కామెంట్లు పెడుతున్నారు. ఏపీ మంత్రుల విమర్శల్లో బొత్స సత్యనారాయణ చాలా వెరైటీగా రియాక్ట్ అయ్యారు. కేటీఆర్ చెప్పేదంతా అబద్ధం.. నేను ఇటీవలే హైదరాబాద్‌లో ఉండివచ్చా.. అక్కడ కరెంట్ లేదు.. జనరేటర్ వేసుకోవాల్సి వచ్చిందంటూ పిచ్చ కామెడీ చేశారు. అయితే, బొత్స వ్యాఖ్యలకు టీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి ఖతర్నాక్ కౌంటర్ ఇచ్చారు. “తెలంగాణలో 2 నిమిషాలు కూడా కరెంట్ పోదు. బహుషా, బొత్స కరెంట్ బిల్లు కట్టలేదేమో. అందుకే కరెంట్ కట్ చేశారు కావొచ్చు. వైసీపీ నేతల కుటుంబాలు హైదరాబాద్‌లోనే ఉంటున్నాయి. ఇక్కడే ఉన్న జగన్ కుటుంబాన్ని అడిగినా తెలుస్తుంది. కేసీఆర్ పాలన బాగుందని వైసీపీ ఎంపీలే చెప్పారు” అంటూ ఆయన వేసిన సెటైర్ భలే పేలింది. మంత్రి బొత్సను సైతం హైదరాబాద్‌లో ఉండే ఏపీ వాసులు పోస్టులతో ఆటాడుకుంటున్నారు. బొత్స ఉన్నది ఎక్కడో చెప్పాలని.. మాకు మాత్రం ఇక్కడ ఒక్క నిమిషం కూడా కరెంట్ పోవట్లేదని.. బొత్స చెప్పేదంతా అబద్ధమని.. హైదరాబాద్‌లో ఉన్న ఏపీ వాసుల బంధువులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో ట్రోల్స్, మీమ్స్‌తో బొత్సను చెడుగుడు ఆడుకుంటున్నారు.

# 16 రాష్ట్రాల్లో విద్యుత్ కోతలు..

(మొదటి పేజీ తరువాయి)

**హరియాణా:** గరిష్ట విద్యుత్ డిమాండ్ దాదాపు 9 వేల మెగావాట్లకు చేరుకోగా, సరఫరా దాదాపు 1,500 మెగావాట్లు తగ్గింది. 33.72 మిలియన్ యూనిట్ల కొరత కారణంగా గురుగ్రామ్‌లో 4-6 గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. రాష్ట్ర అవసరాలకు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి అదనపు విద్యుత్‌ను తీసుకోవాలని హరియాణా నిర్ణయించింది.

**ఉత్తరప్రదేశ్:** దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఈ రాష్ట్రంలో 3 వేల మెగావాట్ల లోటు ఉంది. దాదాపు 23 వేల మెగావాట్ల డిమాండ్ ఉంటే, సరఫరా 20 వేల మెగావాట్లు. 29.52 మిలియన్ యూనిట్ల కొరతవల్ల గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో లోడ్ షెడ్డింగ్ ఏర్పడింది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సగటున 15 గంటల 7 నిమిషాలపాటు విద్యుత్ సరఫరా అవుతోంది.

**బిహార్:** డిమాండ్ అకస్మాత్తుగా పెరగడంతో బిహార్ రోజుకు 200-300 మెగావాట్ల విద్యుత్ లోటును ఎదుర్కొంటోంది. రాష్ట్ర వినియోగం రోజుకు 6 వేల మెగావాట్లు కాగా వివిధ వనరుల నుండి 5,000%--%5,200 మెగావాట్లు అందుబాటులో ఉంటోంది. 15.90 మిలియన్ యూనిట్ల కొరత ఉంటోంది.

**రాజస్థాన్:** విద్యుత్ డిమాండ్ 31 శాతం పెరిగింది. దీంతో విద్యుత్ కొరత 43.59 మిలియన్ యూనిట్లు ఏర్పడింది. ఇది రోజుకు 5 నుండి 7 గంటల విద్యుత్ కోతలకు దారితీసింది. పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయి.

**కేరళ:** ఈ రాష్ట్రంలో గురువారం నుంచి కరెంటు కోతలు మొదలయ్యాయి. బొగ్గు సంక్షోభం కారణంగా ఉత్పత్తి 400 మెగావాట్లు తగ్గడంతో విద్యుత్ కోత విధించాలని రాష్ట్ర విద్యుత్ బోర్డు నిర్ణయించింది.

**పంజాబ్:** విద్యుత్ డిమాండ్ 40 శాతం పెరిగిందని ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో అన్ని వనరుల నుండి విద్యుత్ సరఫరా లభ్యత 1,679 లక్షల యూనిట్లు కాగా 30.65 మిలియన్ యూనిట్ల కొరత ఏర్పడింది. రోపర్ థర్మల్ ప్లాంట్‌లో 8.3 రోజులు, లెహ్రా మొహబ్బత్ ప్లాంట్‌లో నాలుగు రోజులు, జీవీకేలో 2.4 రోజులకు సరిపడా మాత్రమే బొగ్గు ఉంది.

వీటితోపాటు జమ్మూకశ్మీర్‌లో 5.28 మిలియన్ యూనిట్లు, ఛత్తీస్‌గఢ్‌లో 6.71 మి.యూ, మధ్యప్రదేశ్‌లో 13.72 మి.యూ, జార?ండ్‌లో 5.78 మి.యూ, ఒడిశాలో 2.69 మి.యూ, తమిళనాడులో 1.60 మి.యూ కొరత ఏర్పడింది. అలాగే, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ వంటి రాష్ట్రాలు సైతం విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో రోజుకి 2%--%8 గంటల మేర విద్యుత్ కోత విధిస్తున్నారు.

**ఏపీలో ఇదీ పరిస్థితి..**

ఇక ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ డిమాండ్ 8.33 శాతం పెరిగింది. రోజువారీ డిమాండ్ 230 మిలియన్ యూనిట్లు ఉండగా 215 మిలియన్ యూనిట్లు సరఫరా జరుగుతోంది. వ్యవసాయ విద్యుత్ వినియోగం కాస్త తగ్గినప్పటికీ వేసవి కారణంగా గృహ విద్యుత్ వినియోగం భారీగా పెరగడంతో డిమాండ్ తగ్గడంలేదు. థర్మల్ నుంచి 78.40 మి.యూ, సెంట్రల్ గ్యాస్ స్టేషన్ల నుంచి 37.82 మి.యూ, హైడ్రో 6.52 మి.యూ, గ్యాస్, సెయిల్ 8.74 మి.యూ, విండ్ 13.70 మి.యూ, సోలార్ 24.45 మి.యూ, హిందుజా 11.55 మి.యూ, ఇతర ఉత్పత్తి



కేంద్రాలు 1.64 మిలియన్ యూనిట్లు చొప్పున అందిస్తున్నాయి. పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి 32.73 మిలియన్ యూనిట్లను రూ. 12 నుంచి రూ. 20 (యూనిట్) చొప్పున కొనుగోలు చేసి వినియోగదారులకు అందిస్తున్నారు.

# నాటుసారా అంతమే....మా పంతం

## పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 30. (ప్రజాపాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లాలో నాటుసారా నిర్మూలనే లక్ష్యంలి గా నాటుసారా తయారీ స్థావరాలపై ఉక్కుపాదం మోపిన లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . రాష్ట్ర వ్యాప్తంగా నాటుసారా సమూల నిర్మూలన కొరకు నిర్వహిస్తున్న లిఆపరేషన్ 2.0లి లో భాగంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో లినాటుసారా తయారీ మరియు విక్రయ కేంద్రాలపై మా పోలీస్ అధికారులు విస్తృత దాడులులి చేపట్టడం జరిగినదని ఎస్పీ తెలిపారు. ఈ నెల 17 వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన 108 దాడుల్లో 376 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, 35,400 లీటర్ల బెల్లం ఊటను నాశనం చేయడం జరిగినది. వీటి విలువ సుమారు 1,82,250/- ఉంటుందని అంచనా. జరిపిన దాడుల్లో భాగంగా ఇప్పటివరకు 28 కేసులు నమోదు చేసి, 33 మందిని అరెస్ట్ చేయడం జరిగినదని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఎవరైనా నాటుసారా తయారీ మరియు అమ్మకం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు .ఎవరైనా ఇట్టి కార్యకలాపాలకు పాల్పడితే వారిలోని పీడీ చట్టం ప్రయోగించడం జరుగుతుందని,. అవసరమైతే వారిని జిల్లా బహిష్కరణ కూడా చేయడం జరుగుతుందని అన్నారు. నాటుసారా అనే మహమ్మారి వలన ఎన్నో కుటుంబాలు ఛిద్రం అవుతున్నాయి. ఎంతో మంది అనారోగ్యం పాలౌతున్నారు. యువత కూడా తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఈ నాటుసారా మహమ్మారి బారి నుండి విముక్తి పొంది తద్వారా తమ కుటుంబాలతో సంతోషంగా గడపడానికి తీసుకోవలసిన చర్యల గురించి ప్రజలకు వివిధ అవగాహన కార్యక్రమాల ద్వారా పోలీస్ వారు అవగాహన కల్పిస్తున్నారని, మా పోలీస్ వారితోపాటు సామాజిక వేత్తలు, విద్యావేత్తలు కూడా నాటుసారా - అనర్ధాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, మనందరి సమిష్టి కృషితో ఈ మహమ్మారిని అంతమొందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఎస్పీ రవి శంకర్ రెడ్డి తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మత్స్యకార కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్కు అందచేత..



మచిలీపట్నం: బందరు మండలం పెద్ద కానూరు గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ పరుశరాముడు అనే అతను పెద్ద కానూరు మత్స్యకార కుటుంబానికి చెందిన అతను నిత్యం వేటకి వెళ్లి జీవనం సాగిస్తూ ఉంటాడు. కొన్ని రోజుల కిందట హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగినది. ఆ విషయమును కానూరు వైయస్సార్ పార్టీ నాయకులు పేర్ని వెంకటరామయ్య నాని దృష్టి కి తీసుకుని వెళ్లగా సీఎం ఆర్ రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రెండు లక్షల రూపాయల చెక్కు వచ్చింది. ఆ చెక్కును కొక్కిలిగడ్డ భాగ్యలక్ష్మి కి అందజేయడానికి మన యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి అలియాస్ కిట్టు మరియు కానూరు సర్పంచ్ చెక్క లక్ష్మీ, చేక్క ఏడుకొండలు, గోపు మురళీమోహన్, చక్క నాగేశ్వరరావు, మత్స్యకారా సర్పంచ్ బొమ్మిడి సత్యనారాయణ, కానూరు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరాచక పాలన చేస్తున్న వైసిపి



చీరాల, ఏప్రియల్ 30, ప్రజాపాలన : అధికారం ఉందన్న అహంకారంతో, అవినీతి, అరాచకపాలనను, వైసీపీ ప్రభుత్వం కొనసాగిస్తుందని, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసినసమావేశంలో, టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఇదెక్కడి న్యాయమని, ఎవరైనా ప్రశ్నిస్తే.?, వారిపై దాడులు చేయడం దారుణమన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తల రూపంలో ఊరికో ఉన్మాదిని, పరోక్షంగా తయారుచేస్తున్న ఘనత ప్రభుత్వానిదేనని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలపై అనేక అకృత్యాలు జరుగుతున్నా, ప్రభుత్వం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఏది జరిగినా, ఎక్కడికక్కడ అన్యాయాన్ని, అవినీతిని, అక్రమాన్ని వదిలే ప్రసక్తే లేదని, ఖచ్చితంగా నిలదీసేది, తెలుగుదేశం పార్టీయేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో, మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై, చీరాల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో, జగన్ పరిపాలనలో "ఊరికో ఉన్మాది" పుస్తకం ఆవిష్కరించి, జరుగుచున్న ఉదంతాలపై నాయకులందరూ మాట్లాడారు. భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే నని, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యేనన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నేతృత్వంలో, పార్లమెంటు పరిధిలోని, అన్ని నియోజకవర్గాల్లో, తెలుగుదేశంపార్టీ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాశిక వీరభద్రయ్య, కౌతరపు జనార్ధనరావు, గంజి పురుషోత్తం, టిడిపి వాసు, లావేటి శ్రీనివాసతేజ, బిట్రా చైతన్య, తేలప్రోలునాగేశ్వరరావు, గుత్తి.వీరవరప్రసాద్, గుత్తికొండ కిషోర్, కాగిత ఆంటోని, జడ్డు శ్రీహరి, బుర్రాకవిత, యర్రా మల్లేశ్వరి, ఉప్పు శాంతమ్మ, బుద్ది దుర్గామల్లేశ్వరి, పొట్టేటి రాజేశ్వరి తదితరులు మాట్లాడారు.

## టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కమిటీలో బాపట్ల పార్లమెంట్ నుండి 8 మందికి చోటు



పర్చూరు, ఏప్రియల్ 30, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కమిటీలో, బాపట్ల పార్లమెంట్ నుంచి 8మందికి చోటు కల్పిం చినట్లు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారని ఏలూరి తెలిపారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రేపల్లె నియోజకవర్గానికి చెందిన షేక్ అబ్దుల్ మునాఫ్, అధికార ప్రతినిధులుగా అద్దంకి నియోజకవర్గానికి చెందిన కొటికలపూడి మౌలాలి, సంత నూతలపాడు నియోజకవర్గానికి చెందిన షేక్ మోమిన్, కార్యనిర్వాహక కార్యదర్సులుగా పర్చూరు నియోజకవర్గానికి చెందిన షేక్ రజాక్, వేమూరునియోజకవర్గానికి చెందిన షేక్ హనీఫ్, కార్యదర్సు లుగా అద్దంకి నియోజకవర్గానికి చెందిన షేక్ బాషా, చీరాల నియోజకవర్గానికి చెందిన షేక్ సుభాని, బాపట్ల నియోజకవర్గానికి చెందిన షేక్ ఫరిద్ మస్తాన్ లను నియమించినట్లు తెలిపారు. మైనార్టీల సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలన్నారు. మైనార్టీల కు అండగా నిలవాలన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి రాష్ట్ర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అధ్యక్షురాలు మధిర సామ్రాజ్యం అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు



వినుకొండ ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఈపూరు మండలం బొమ్మరాజుపల్లి తండా గ్రామంలో న్యాయ వాద సంఘం అధ్యక్షురాలు మధిర సామ్రాజ్యం అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో న్యాయవాదులు తండా వాసులకు పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘం కోశాధికారి పి. వి. రమణారెడ్డి, న్యాయవాదులు సీకే రెడ్డి, గౌస్ మొహిద్దీన్ ఖాన్, మహేష్ రెడ్డి, శ్రీను నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరావు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, పోలీస్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో పేద ముస్లిం వృద్దులకు,మరియు మహిళలకు రంజాన్ తోఫా



వినుకొండ ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గల గంగినేని ఫంక్షన్ హాల్ నందు ముస్లిం సోదరులు మరియు జీ.వి.యూత్ టిడిపి ఆధ్వర్యంలో పేద ముస్లిం వృద్దులకు,మరియు మహిళలకు రంజాన్ తోఫా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మైనారిటీ మహిళలు భారీగా తరలి వచ్చారు. వినుకొండ టిడిపి మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ రంజాన్ తోఫా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీ.వీ.ఆంజనేయులు, పల్నాడు జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు హాజరయ్యారు.

## శరవేగంగా నిర్మాణమవుతున్న మహిమాన్విత శ్రీ జైష్టలక్ష్మి సమేతశ్రీ శనీశ్వర స్వామి వారి దేవస్థానమునకు భారీ విరాళాలు



వినుకొండ ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామ సమీపాన మన 2 తెలుగు రాష్ట్రాల్లో నే మొట్టమొదటిసారిగా ఆగమ శాస్త్ర విధానాలతో శరవేగంగా నిర్మాణమవుతున్న మహిమాన్విత శ్రీ జైష్టలక్ష్మి సమేతశ్రీ శనీశ్వర స్వామి వారి దేవస్థానమునకు గడిచిన ఏడు రోజుల్లో భక్తులే దేవస్థానం వద్దకు స్వయంగా విచ్చేసి సమర్పించిన విరాళములు ఒక లక్ష 25 వేల 943 రూపాయలు అని ఆలయ కమిటీ అధ్యక్షులు జానపాటి పరమేశ్వర రావు తెలిపారు వినుకొండ జయ కృష్ణ డ్రై టవర్ కు చెందిన పెనుగొండ వరప్రసాద్ ధర్మపత్ని సంగీత లక్ష్మి 25 వేలు రూపాయలు అందజేశారు వినుకొండ ప్రాంతం విటామా రాజు పల్లి చెందిన భవనం పేరీ రెడ్డి ధర్మపత్ని రాజ్యలక్ష్మి 20 వేల రూపాయలు అందజేశారు ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం పాత అన్నసముద్రం గ్రామానికి చెందిన వెన్నం వెంకటనారాయణ ధర్మపత్ని పద్మ 19 వేల 295 రూపాయలు అందజేశారు తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం గ్రామం చెందిన అన్నవరం ధర్మపత్ని నూకరత్నం 18 వేల 16 రూపాయలు అందజేశారు వినుకొండ ప్రాంతం నూజెండ్ల గ్రామం కొప్పురావూరు సత్యనారాయణ ధర్మపత్ని సుబ్బా రత్నం 11 వేల నూట పదహారు రూపాయలు వినుకొండ టౌన్ నిమ్మల బావి చెందిన వినుకొండ వెంకటేశ్వర్లు ధర్మపత్ని శేషారత్నం ఆరువేల 516 రూపాయలు అందజేశారు వినుకొండ టౌన్ పోలేరమ్మ బజారు కు చెందిన పగడాల హనుమంతరావు ధర్మపత్ని పద్మావతి 6 వేల 5 వందల రూపాయలు అందజేశారు వినుకొండ టౌన్ శాలివాహన నగర్ కు చెందిన బంగారు రామయ్య ధర్మపత్ని శివ పార్వతి 6వేల 500 రూపాయలు అందజేశారు వినుకొండ టౌన్ శాలివాహన నగర్ కు చెందిన ఆకుల శ్యామ్ సుందర్ కోడలు లక్ష్మి ఆరువేల 500 రూపాయలు గుంటూరు నెహ్రూ నగర్ కు చెందిన కంచరగుంట రాంప్రసాద్ సాద్ ఆరువేల 500 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానపాటి పరమేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కోట రమేష్ ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాసరావు కామిశెట్టి గురువులు కార్యదర్శి కూరాకుల రాము సహాయ కార్యదర్శులు టి కేశవ బాబు శాసనాల నాగేశ్వరరావు కోశాధికారి భూదాటి సాయి కృష్ణ పి తేజ కుమార్ ఆర్ కోటేశ్వరరావు మరియు 30 మంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విప్రో కు 194 మంది సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక



చీరాల, ఏప్రియల్ 30, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, దేశంలోని ప్రముఖకంపెనీలు, ఉద్యోగాలు ఇచ్చేందుకు పోటీ పడుతున్నాయి. డాక్టరేట్లు చేసిన ప్రొఫెసర్లు, నాణ్యమైన విద్య, మెరుగైన వసతులతో సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అయితే చాలు అన్న ఆత్మవిశ్వాసంతో, పలు కంపెనీలు వరుసగా ఇంటర్వ్యూలు నిర్వహించటం నిదర్శనంగా మారింది. మొన్న ప్రముఖ టీసీఎస్ కంపెనీ 60 మందిని ఎంపిక చేయగా, నిన్న క్యాప్ జెమిని కి మరో 50 మంది, ఇన్ఫోసిస్ తమ కంపెనీకి 51మందిని, నేడు విప్రో కంపెనీ ఏకంగా 194మంది సెయింట్ ఆన్స్ విద్యార్థుల ను ఎంపిక చేసుకోవడాన్ని బట్టి, సెయింట్ ఆన్స్ కళాశాల కీర్తి జాతీయస్థా యిలో గుర్తించబడిందని స్పష్టమవుతోంది. అంతే కాక, ఒక్క ఏప్రియల్ నెలలోనే, ఆరు ప్రముఖ కంపెనీ లు ఇంటర్వ్యూ లు నిర్వహించడం గమనార్హం. టెక్ మహీంద్రా కంపెనీ 26 మందిని, ఇన్ఫోమైండ్స్ ఆరుగురుని, టి సి ఎస్ కంపెనీకు 60 మంది, క్యాప్ జెమిని కి 50మంది, ఇన్ఫోసిస్ కు 51మంది విద్యార్థులు ఎంపిక కాగా ,ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ విప్రోకి, చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, 194 మంది ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా తెలియజేశారు. ప్రముఖ మల్టీ నేషనల్ కంపెని విప్రో వారు, 2022 సంవత్సరం ఇంజనీరింగ్ పూర్తి కాబోయే విద్యార్థులకు, వర్చువల్ పద్ధతి ద్వారా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో, 51 మంది విద్యార్థులు ఎంపికైనట్లు, కళాశాల ప్రిన్సిపాల్ మొయిద వేణుగోపాలరావు తెలియ జేశారు. సి.ఎస్.ఇ. విభాగం నుండి 73మంది, ఇ.సి.ఇ.విభాగం నుండి 89మంది, మెకానికల్ బ్రాంచ్ నుండి 17 మంది, ఇ.ఇ.ఇ. నుండి 13 మంది, సివిల్ బ్రాంచ్ నుండి ఇద్దరు ఎంపికయ్యారని, ఈ ప్రాంగణ ఎంపికలలో, ఎంపికైన విద్యార్థికి రు. 3.60 లక్షల వార్షిక వేతనము ఇతర అలవెన్సులు లభిస్తాయని, కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి యన్. పూర్ణచంద్ర రావు తెలిపారు. వీరికి రెండవ సంవత్సరం నుండి సి , సి ప్లస్ప్లస్ పైథాన్, యాప్టిట్యూడ్, కమ్యూనికేషన్స్కిల్స్‌లలో శిక్షణఇవ్వడం వలన ఈఎంపికలను సాధించినట్లు తెలిపారు. విప్రో కంపెనీ కు ఎంపికైన విద్యార్థులకు, సి.యస్.ఇ. విభాగాధిపతి డా.పి.హరిణి, ఇ.సి.ఇ విభాగాధిపతి డా.కె.జ గదీష్‌బాబు, ఇ.ఇ.ఇ ఇన్ చార్జి విభాగా ధిపతి డా.యస్.వి.డి అనిల్ కుమార్, మెకానికల్ విభాగాధిపతి వి.లక్ష్మి నారాయణ, సివిల్ విభాగాధిపతి సిహెచ్.పవన్ కుమార్ ,వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## దత్త సాయి సన్నిధి లో అన్నము ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం



చిలకలూరిపేట: శ్రీ దత్త సాయి అన్నదానసమాజము మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో ఈ రోజు శనివారం అమావాస్య సందర్భముగా అన్నదాన కార్యక్రమం జరిగింది, విశ్వబ్రాహ్మణ ప్రముఖులు గుంటూరు వాస్తవ్యులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి అదిపూడి వెంకట శివ సాయిరాం గారి ఆర్థిక సహకారంతో అన్నదానమ్ నిరవహించారు, ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ ప్రతి గురువారం, అమావాస్య, దాతలు కొరినంరోజున అన్నదానమ్ నిరవహియించి పేద ప్రజల ఆకలి తిరుస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో దేవర కొండ నాగేశ్వరవు తడితరులు పాల్గొన్నారు




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన


**సంపాదకీయం**

**ఆదివారం 01, మే 2022**


## దుర్భిణీ జ్ఞానం

చరిత్రను తలచుకుని గర్వపడడం వ్యక్తులకు, సమూహాలకు, వర్గాలకు , జాతులకు, దేశాలకు, సమస్త శ్రేణులకు సహజమే కాదు, అవసరం కూడా. వర్తమానం సంక్షుభితమై, భవిష్యత్తు అనిశ్చితమైనపుడు, గతకీర్తి మరింత అవసరం. ఒక విజయానికి, వైభవానికి పరంపరాగత సంబంధం ఉన్నదనుకున్నప్పుడు, కర్తవ్యాలకు ప్రేరణ దొరుకుతుంది. కానీ, ఉష్ట్రపక్షి వలె గతంలో తలదూర్చి విశ్రమించడం హితవు కాదు. వర్తమాన వైఫల్యాలను మభ్యపెట్టుకునే ఆత్మవంచనా మంచిది కాదు. అన్నీ వేదాల్లోనే ఉన్నాయిష, అన్న వెటకారం కానీ, తాతలు నేతులు తాగారు మూతులు వాసన చూడమనే సామెత కానీ గతస్మరణల్లో తారసపడే వికారాలకు ఉదాహరణలు. మనుషులు, వారి సహేతుకమైన గత విజయాలకు తప్పకుండా గర్వపడవలసిందే. పూర్వీకుల మేధకు సాధనకు అబ్బురపడవలసిందే. భారత ఉపఖండంలోని సమాజాలు కూడా ఒకనాడు అనేక రంగాలలో ఔన్నత్యాన్ని చవిచూశాయి. భౌతిక, కళా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాలలో ప్రపంచంలోని మరే నాగరికతకూ తీసిపోని విజయాలను సాధించాయి. కానీ, మన పరంపర ఎక్కడో తప్పిపోయింది. భారతీయ సమాజాలలో ఏర్పడిన వర్ణ అంతరాలు, వివక్ష చదువును, పరిశోధనను, విజ్ఞానాన్ని సార్వజనీనం కాకుండా అడ్డుపడ్డాయి. తనకు తాను ముడుచుకునిపోయిన భారతీయ గ్రామం, విశాల ప్రపంచం నుంచి, ఆలోచనలనుంచి అత్యధికులను దూరం చేసింది. ఐరోపా తనదైన పరిస్థితుల మధ్య, ప్రపంచం నలుమూలలకు వేయి బాహువులు చాచింది. పారిశ్రామిక విప్లవం ఆ దేశాలలో సకల శాస్త్రాలను, సాహిత్యాది రంగాలను వికసింపచేసింది. తమ ఆకాంక్షలకు, దురాశను తోడు చేసి, వాటికి మరింత వేగాన్నిచ్చే యంత్రాన్ని పూన్చి, పరుగులు తీసిన ఐరోపా సమాజాలు సైనికంగానే కాదు, బౌద్ధికంగానూ ప్రపంచాన్ని లోబరచుకున్నాయి. వలస నుంచి బయటపడడానికి భారతదేశంతో సహా అనేక దేశాలు తమను తాము కొత్తగా కనుగొనవలసి వచ్చింది. అందుకు వారికి చరిత్ర సహాయం చేసింది. ఒకనాటి స్వర్ణయుగాలు స్ఫూర్తి ఇచ్చాయి. ఆ స్ఫూర్తితో ఎంత వరకు ప్రయాణించగలిగాము? ఇంకా మన విజ్ఞానాన్ని జర్మనీవాడు, ఇంగ్లీషు వాడు ఎత్తుకుపోయి బాగుపడ్డారని నమ్ముతూ పోతున్నామా? ఆవు ఆక్సిజన్‌ను వదులుతుందని ప్రచారం చేసే అజ్ఞానయుగం అవతరించిన తరువాత , మన గొప్పతనం గురించి గప్పాలు చెప్పే వారు పెరిగిపోయారు. దానితో నిజమైన భారతీయ ఔన్నత్యం మరుగునపడిపోతున్నది. టెలిస్కోపును భారతదేశంలో ఎప్పుడో కనుగొన్నారని చెబుతూ కర్ణాటకలోని హళేబీడులోని ఒక ఆలయంలో ఉన్న శిల్పాన్ని సాక్ష్యంగా చూపుతూ సామాజిక మాధ్యమాలలో పోస్టులు సంచరిస్తున్నాయి. టెలిస్కోపును కనిపెట్టినది గెలీలియో అని మనం చరిత్ర పుస్తకాలలో చదువుకున్నాము. టెలిస్కోపు కానీ, మరే సాధనం కానీ ఒక్కరోజులో ఒక్క మనిషి కనిపెట్టడమో, సృష్టించడమో జరగదు. దానికెంతో నేపథ్యం ఉంటుంది. దూరంలో ఉన్న లక్ష్యాలను స్పష్టంగా చూడడానికి పనికివచ్చే సాధనం క్రీస్తుపూర్వం నుంచి ఏదో ఒక రూపంలో అందుబాటులో ఉన్నది. పాలపుంతలను లక్షలాది నక్షత్ర గుచ్ఛాలుగా గ్రీకు తత్వవేత్తలు అభివర్ణించారంటే, నగ్నదృష్టిని మించిన పరిశీలన ఏదో జరిగి ఉండాలి. గెలిలియో, అతని బృందం, రోదసీలోకి మునుపటి కంటె మరింత దూరానికి, మరింత ప్రభావవంతంగా చూడగలిగే మెరుగైన దూరదర్శినిని రూపొందించారు. ఆధునిక టెలిస్కోపునకు ఆయనను ఆద్యుడిగా చెప్పడం అందుకే. అద్దాలను తయారుచేసే సాంకేతికత పెరుగుతున్న క్రమంలోనే భూతద్దాలు కూడా అవతరించాయి. దర్పణశాస్త్రానికి ఆద్యులలో ఆక్సఫర్డ్ శాస్త్రవేత్త రోజర్ బేకన్ ను చెబుతారు. ఆయన కంటె ముందు ఇస్లామిక్ శాస్త్రవేత్తలు 8,9 శతాబ్దాలలో ఈ రంగంలో కీలక విజయాలు సాధించారు. మధ్య ఆసియా నుంచి భారతదేశానికి సుదీర్ఘ ప్రయాణం చేసిన ఆర్యులు ఆకాశాన్ని లోతుగా అధ్యయనం చేశారు. రుగ్వేదంలో రోదసీ విశేషాలు చాలా ఉంటాయి. నావికాయానం లో దూరదర్శన పరికరాల ఉపయోగం ఎంతో ఉంటుంది. టెలిస్కోపు నకు పూర్వరూపం అనదగ్గ సాధనాలు భారతీయ నావికుల దగ్గర కూడా ఉంటాయి. మన జానపద కథలలో, స్థానిక జనగాథలలో దూరాన్ని చూసే దుర్భిణీలు, ఎక్కడ ఉన్నా కనుగొనగలిగే మాంత్రిక 'అంజనాలు' తెలిసినవే. మన భాషలో ఆ మాటలు ఉన్నాయంటే, ఆ సాధనాల వెనుక ఆలోచన లేదా ఊహ మనుషులలో ఉన్నట్టే. అయితే, విమానాలు పురాణాలలో ఉన్నాయంటే, ఎగిరే ఊహ ఉన్నదని మాత్రమే తప్ప, ఆ నాడే విమానాలున్నట్టు కాదు. హళేబీడులోని హొయసల కాలపు శిల్పులకు దూరదర్శన సాధనమేదో తెలిసిఉండవచ్చు. ఆ కాలానికి, అంటే 12 వ శతాబ్దానికి ప్రపంచంలో అటువంటి సాధనం ఉనికిలో ఉండడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. 'శబ్ద రత్నాకరం' నిఘంటువులో 'ఓకు' అన్న 'ఆరోపం' (ఎంట్రీ) ఉన్నది. దాన్ని నిఘంటుకర్త 'గ్రామ్యం' అన్న కోవలోని పదంగా చెప్పారు. అంటే, గ్రామీణ సామాన్యులు, చదువుకోనివారు వాడే మాట. దాని అర్థం ఏమిటంటే, దుర్భిణీ అద్దము. దూరపు వస్తువులను చూడడానికి ఉపయోగించే పరికరం. దుర్భిణి అన్న మాటను అదే నిఘంటువులో హిందీభాషాపదంగా చెప్పారు. బ్రౌన్ కూర్చిన నిఘంటువులో 'టెలిస్కోపు' అన్న ఇంగ్లీషు మాటకు దుర్బీను, ఓకు అనే సమానార్థక పదాలను చెబుతూ, దూరాన ఉండేదాన్ని చూచే, కొసన అద్దము ఉండే గొట్టము అని వివరించారు. ఐరోపా నావికులు వచ్చాక, ఆ సాధనం పరిచయమైందా లేక, సాంప్రదాయికంగా దూరదర్శన సాధనం ఉన్నందున అచ్చతెలుగులో ఆ మాట ఉన్నదా అన్నది పరిశోధించాలి. తెలుగు సమాజంలో కానీ, భారతదేశంలో కానీ ఒకప్పుడు దేశీయ దుర్భిణీలు ఉన్నప్పటికీ, ఎందువల్లనో అవి తరువాత కాలంలో టెలిస్కోపులు కాలేకపోయాయని అర్థం చేసుకోవాలి. గెలీలియో మన దగ్గర నుంచి టెక్నాలజీని ఎత్తుకుపోయాడని అనుకున్నా, ఇంగ్లీషు చరిత్రకారులు పాకిస్థాన్ లంచాలు తిని పుస్తకాలలో గెలీలియో పేరు రాశాడనుకున్నా, మన మీద లోకం జాలిపడుతుంది తప్ప ఉపయోగం ఉండదు. మన దేశ వైభవం, విజ్ఞానం, తాత్వికత ఎందుకు సార్వజనీనం కాలేదో, పరంపరగా మారలేదో ఆత్మవిమర్శ చేసుకుంటే, భవిష్యత్తులో అయినా మరమ్మత్తు జరుగుతుంది.


# కశ్మీరుపై అ'సత్య' ప్రవచనాలు!




షేక్ అబ్దుల్లాతో ఒప్పందం చేసుకుని కశ్మీరుపై హక్కులు ధారాదత్తం చేసింది నెహ్రూయేనని, 562 సంస్థానాల విలీనాన్ని పటేలుకి అప్పగించి కేవలం కశ్మీరుని విలీనం చేసే బాధ్యతను నెహ్రూ స్వీకరించారని చెప్తూ, కశ్మీరు బాధ్యతను పటేలుకి అప్పగించి ఉంటే కశ్మీరు సమస్యే ఉండేది కాదన్నారు సత్యకుమార్. ప్లెబిసైటుకి హామీ ఇచ్చింది నెహ్రూయేనని, కశ్మీరుని భారత్‌లో విలీనం చేసేందుకు 1953లో(!) జనసంఘ్ ఉద్యమాన్ని చేపట్టిందనీ రాసారు! ఇవన్నీ ఎక్కడ కనిపెట్టారో తెలియదు! విలీనంపై సాధికారిక రచన వీపీ మీనన్‌దిబీ ఈ అన్నిటికీ జవాబులు ఒకేచోట (పే.275) ఉన్నాయి. పటేల్‌కి కుడిభుజమైన ప్రభుత్వ కార్యదర్శి వీపీ మీనన్ విలీన వ్యవహారాలన్నిటి బాధ్యత తీసుకున్నాడు. ఆయన తొలి కశ్మీరు యుద్ధం గురించి రాస్తూ, మహారాజా హరిసింగుతో మాట్లాడి, ఆయన సంతకంతో విలీనపత్రాన్ని (1947 అక్టోబరు 24) హడావిడిగా ఢిల్లీ తీసుకొచ్చామని ఇలా వివరించారు: "అప్పటికే పటేల్ విమానాశ్రయంలో ఎదురు చూస్తున్నారు, ఇద్దరం కలిసి నేరుగా ముందే నిర్ణయించుకొని ఉన్న డిఫెన్సు కమిటీ మీటింగుకి వెళ్లాంబీ సుదీర్ఘ చర్చ ముగింపుగా – శాంతి నెలకొన్నాక, కశ్మీరులో ప్లెబిసైటు నిర్వహించాలన్న నిబంధనతో విలీనాన్ని అంగీకరించాలని నిర్ణయించాంబీ ఈ నిర్ణయానికి షేక్ అబ్దుల్లా సంపూర్ణ మద్దతు ఉందిబీ ఆయనా అప్పుడు ఢిల్లీలో రెడీగా ఉన్నారు. మిలటరీ చర్యకు నిర్ణయించాం. అప్పటికీ ఆ చర్యలో ఉన్న రిస్కుల గురించి మౌంటుబాటెన్, ముగ్గురు బ్రిటిషు సేనాపతులూ చెప్పారు. మిలటరీ చర్య అనివార్యమనీ, దానికి ప్రత్యామ్నాయం శ్రీనగర్‌లో ఊచకోతేనని, ఆ వెంటనే ఇండియాలో మతోన్మాద ఉపద్రవం (మెసాకర్, హెూలోకాస్ట్) తప్పదనీ నెహ్రూ నొక్కి చెప్పారు. అక్టోబరు 27న అపూర్వస్థాయిలో భారీఎత్తున సైనికులను శ్రీనగరుకి తరలించాం."సత్యకుమార్ చెప్పినట్టు 1953లో కీలక విషయం నెహ్రూ–అబ్దుల్లా ఒప్పందం కాదు. షేక్ అబ్దుల్లాని 'ప్రధాని' పదవి నుంచి, అసెంబ్లీలో ఓటింగు కూడా లేకుండా, ఏకపక్షంగా తొలగించి, 1953 ఆగస్టులోనే అరెస్టు చేయటం. మధ్యలో చిన్న విరామాలతో సుమారు 20ఏళ్లపాటు జైళ్లలోనే కొనసాగిన 'ఇండియన్ మండేలా' ఆయన. ఇదంతా జరిగింది కాంగ్రెసు హయాంలోనే. పటేల్ 1950 చివర్లో మరణించారు కాబట్టి ఆయన ఏం చేసినా ఆ లోపే.'హంతకులు, ఉగ్రవాదులను చర్చలకు ఆహ్వానించి నెత్తికెత్తించుకున్న నేతల దుర్మార్గ స్వభావం' అంటూ రాసారు సత్యకుమార్. ముగ్గురు టెర్రరిస్టు ప్రముఖులను (వారిలో 2008 ముంబై టెర్రరిస్టు దాడుల ఆరోపణలున్న మసూద్ అజర్ వగైరా ఉన్నారు) ప్రత్యేక విమానంలో అఫ్ఘానిస్తాన్‌కు తీసుకువెళ్లి, ఐయస్ఐ సమక్షంలో తాలిబాన్లకు అప్పగించి, భారత విమాన ప్రయాణికులను విడిపించుకొని వచ్చింది 1999లో వాజపేయి ప్రభుత్వమే. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అప్పటి 'రా' అధికారి అజిత్ దోవలే ఇప్పుడు మోదీ ప్రభుత్వ భద్రతా సలహాదారు.'సీమాంతర ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతున్న పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వాల భీరత్వం' గురించీ సత్యకుమార్ రాసారు. ఆయా యుద్ధాల మంచిచెడుల సంగతుల్లోకి పోకుండా కొన్ని వాస్తవాల్ని గుర్తు చేసుకోవాలి. '1965లో పాకిస్థాన్‌ని ఓడించిన లాల్ బహదూర్' అని బీజేపీ వారూ కీర్తించిన యుద్ధం కాంగ్రెస్ హయాంలో జరిగిందే. పాకిస్థాన్?ను రెండు ముక్కలు చేసిన బంగ్లా యుద్ధనేత ఇందిరను బీజేపీ వారు ఆనాడు దుర్గామాతగా స్తుతించిన సంగతి తెలిసిందే. ఆ రెండు యుద్ధాలతో పోలిస్తే వీరు గొప్పలు చెప్పే మెరుపుదాడులు హనుమంతుడి ముందు కుప్పిగంతుల్లాంటివే. 1953లోనే కశ్మీరును భారత్‌లో విలీనం చేసేందుకు శ్యాంప్రసాద్ ముఖర్జీ ఉద్యమాన్ని ప్రారంభించారని రాసారు. 1947లోనే సంతకాలతో కశ్మీర్ విలీనం అయిందనే భారత ప్రభుత్వ వాదనతో అంగీకరించరా సత్యకుమార్? 'వలసశక్తి ప్రతినిధి ఒత్తిడికి తలొగ్గిన నెహ్రూ' అని రాస్తూ, పనిలో పనిగా వామపక్షీయుల్నీ నిందించారు రచయిత. వలస పాలకులతో లాలూచీలో ఎవరూ తీసిపోరు. కమ్యూనిస్టులేకాక, ఆ రోజుల్లో ఎవరి కారణాలతో వారు%--%గోల్వాల్కర్, సావర్కర్, అంబేద్కర్, ముస్లింలీగూ– క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించారు. హిందూ మహాసభ వ్యవస్థాపకుడిగా శ్యాంప్రసాద్ అంతటితో ఆగక, ముస్లిం లీగ్‌తో కలిసి, వలస పాలనలో భాగంగా బెంగాల్ మంత్రివర్గంలో పాల్గొని, క్విట్ ఇండియాని ఎలా అణచివేయాలో బ్రిటిష్ గవర్నరుకి లేఖ (26జూలై, 1942లో) రాసి, ఆ మేరకు చర్యలు కూడా తీసుకున్నారన్నది చరిత్రలో నమోదైన సత్యం.'శైవం, బౌద్ధం, ఇస్లాం మేళవించిన సంస్కృతి కశ్మీరీయత్‌బీ దానికి బీజేపీ అమిత ప్రాధాన్యత' అన్నారు సత్యకుమార్. ఆర్మీతో కశ్మీరును ఏమి ఉద్ధరిస్తారో గానీ, ముందు కర్ణాటక లాంటి శైవ, జైన, ఇస్లాం సమ్మిశ్ర సమాజంలో చిచ్చుపెట్టే రీతిలో– హిజాబ్, హలాల్, ముస్లిం వ్యాపారులను అడ్డుకోవటం వంటి రెచ్చగొట్టే చర్యలు ఆపితే బాగుంటుంది.

# పౌరసత్వమే జాతి నిర్మాణ సూత్రం

'శివగిరి యాత్ర' 90వ వార్షికోత్సవ వేడుకలను వర్చ్యువల్‌గా ప్రారంభిస్తూ ప్రధానమంత్రి వెలువరించిన ప్రసంగానికి సంబంధించిన వార్త అది. కేరళలో నడయాడిన ఋషి, తాత్త్వికుడు నారాయణ గురు (1856–1928) గౌరవార్థం ఏటా 'శివగిరి యాత్ర' నిర్వహిస్తారు. నారాయణ గురు బోధనల పట్ల నాకు అవగాహన ఉంది. శివగిరిని కూడా సందర్శించాను. ఒక అస్తిత్వంగా కులాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని నా అవగాహనా అనుభవాలతో నేను విశ్వసిస్తున్నాను. కుల వివక్షపై నారాయణ గురు తన జీవితపర్యంతం పోరాడారు. శివగిరిలోని ఆయన ఆశ్రమ ధర్మ సూత్రం : 'ఓమ్ సహోదర్యం సర్వత్ర' (భగవంతుని దృష్టిలో మనుషులందరూ సమానులు).నరేంద్ర మోదీ భారత ప్రధానమంత్రి. భారత్ ఒక ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం. మన గణతంత్ర రాజ్య వ్యవహారాలు ఒక రాజ్యాంగం నిర్దేశించిన విధంగా నడుస్తాయి. 'భారతదేశ ప్రజలమైన మేము ఈ భారత రాజ్యాంగాన్ని మాకు మేమే రూపొందించుకుని, మాకు మేమే సమర్పించుకున్నాము' అని మన సంవిధాన మున్నుడి ఉద్ఘోషించింది. రాష్ట్రాలు, మతాలు, మత శాఖలు, భాషలు, కులాలను మన రాజ్యాంగం అంగీకరించింది. అమానుష దురాచారం అంటరానితనం సమాజంలో ఇంకా బలీయంగా ఉందని కూడా గుర్తించింది. ఆ అసహ్యకర ఆచరణను అంతమొందించేందుకు భారత సంవిధానం హామీ ఇచ్చింది. పలు విధాల జన్మతః, వారసత్వంగా, సహజీకరణం, కొత్త భూభాగాలు దేశంలో అంతర్భాగమవ్వడం, వలసల ద్వారా సంక్రమించిన పౌరసత్వాన్ని భారత రాజ్యాంగం గుర్తించింది. రాజ్యాంగంలోని అనేక అధికరణలలో 'ఇండియా' అనే పదం కనబడుతుంది. 'భారతీయ' అనే పదం ఆంగ్లోఇండియన్, ఇండియన్ స్టేట్, ఇండియన్ ఇండిపెండెన్స్ ఆక్ట్1947 అంశాల ప్రస్తావనలలో చోటు చేసుకుంది. అయితే '%×అఎఖుఅఅవం%' (భారతీయత) అనే పదాన్ని ఏ అధికరణలోనూ నేను చూడలేదు.కులం అనే మాటకు ఆంగ్ల భాషలో గానీ, భారతీయ భాషలలో గానీ ఒకే ఒక్క అర్థం ఉంది. కులం అంటే జాతి. కులం అనే మాట వినగానే కుల వ్యవస్థతో ముడివడి ఉన్న అనేకానేక దౌష్ట్యాలూ దుష్కృత్యాలూ (ఇవి ఇప్పటికీ కొనసాగుతున్నవే కదా!) మన మనస్సులో మెదులుతాయి. %ఋర్వ% అనే మాటను ప్రధానమంత్రి ఏ స్ఫూర్తితో ఉపయోగించారో నేను అర్థం చేసుకున్నాను. అయితే ఆయన ఆ పదాన్ని ఎంపిక చేసుకోవడం దురదృష్టకరం. ప్రధానమంత్రి తన భావాన్ని వ్యక్తం చేసేందుకు ఒక తప్పుడు పదాన్ని ఉపయోగించారు.భారతీయతను కులంతో సమం చేయడం ప్రమాదకరం. 'కులం' అనే సామాజిక వ్యవస్థకు కఠిన, తిరోగామి నియమాలు ఉన్నాయి. ఆ నియమాల ప్రకారం వివాహాలు సజాతీయంగా ఉండి తీరాలి. అంటే ఏ కులం పురుషుడు/మహిళ అయినా సరే తన సొంత కులంలోని మహిళ/పురుషుడినే పెళ్లి చేసుకోవాలి. ఈ నియమాన్ని ఉల్లంఘించినందుకు మన కాలంలోనూ చాలామంది యువతీ యువకులు తమ నిండు జీవితాలను కోల్పోవలసి వచ్చింది. కులం ఒక సమూహాన్ని మరో సమూహం నుంచి వేరు చేస్తుంది తరచు రెండు సమూహాల మధ్య చీలికలు సృష్టిస్తుంది. శతృత్వాలను పెంపొందిస్తుంది. కుల విధేయతలు, కుల పక్షపాతాలు మత విధేయతల కంటే బలమైనవిబీ కుల పక్షపాతాలు మత పక్షపాతాల కంటే భయంకరమైనవి. ఇటీవలి కాలం వరకు మతం కంటే కులానికి ఎక్కువ ప్రాధాన్యమివ్వడం పరిపాటిగా ఉండేది. కుల భావోద్వేగాలను బహిరంగంగా వ్యక్తం చేసేందుకు వెనుకాడేవారు కాదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కులం కంటే మతానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ఇప్పుడు చాలామంది మతపరమైన భావావేశాలను బహిరంగంగా వ్యక్తం చేసేందుకు వెనుకాడడం లేదు.కులం ప్రాధాన్యం పొందుతోంది. ఆ ప్రాధాన్యం దాని నీచ లక్షణాలనే బయటకు తెస్తోంది. కులం సంకీర్ణమైనది, ప్రత్యేకమైనది. వివాహం, ఆహారం, వస్త్రధారణ, ఆరాధన మొదలైన జీవన వ్యవహారాలకు సంబంధించిన దాని నియమాలు, నిబంధనలు కఠినమైనవి. సాధారణంగా మార్పును ప్రతిఘటించేవి. కులం ఒక వ్యక్తికి ఒకే ఒక అస్తిత్వం లేదా గుర్తింపును సృష్టించేందుకు ప్రయత్నిస్తుంది. 'భారతీయత' లక్ష్యం కూడా భారతీయులకు ఒకే ఒక్క గుర్తింపును సృష్టించడమే అయితే, మన సమాజం, సంస్కృతి లక్షణాలైన వైవిధ్యం, బహుళత్వంలకు అది పూర్తిగా విరుద్ధమైనది. భారతీయ జనతా పార్టీ భారతీయులకు ఒకే ఒక్క గుర్తింపును సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. అది ఉద్దేశించిన ఆ ఏకైక గుర్తింపును, కోట్లాది నా సహ పౌరులవలే నేనూ తిరస్కరిస్తున్నాను.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటన నన్ను 'కుల నిర్మూలన'పై డాక్టర్ అంబేద్కర్ చరిత్రాత్మక ప్రసంగాన్ని మళ్లీ చదివేందుకు ప్రేరేపించింది.




బాబాసాహెబ్ స్ఫూర్తిదాయక మాటలు కొన్నిటిని మనం ఈ సందర్భంగా గుర్తు చేసుకుని తీరాలి: 'హిందువుల నైతిక సంప్రదాయాలపై కుల ప్రభావం గర్హనీయమైనది. ప్రజాహిత స్ఫూర్తిని అది హతమార్చింది. దాతృత్వ గుణాలను నిర్మూలించింది. ప్రజాభిప్రాయాన్ని అసాధ్యం చేసింది'. ఆయన ఇంకా ఇలా అన్నారు: 'కుల వ్యవస్థను మించిన భ్రష్ట సామాజిక వ్యవస్థ మరొకటి లేదు. మీరు మీ సామాజిక వ్యవస్థను మార్చుకోకపోతే మీరు కించిత్ పురోగతి కూడా సాధించలేరు. ఈ విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు పరాయి వారి నుంచి రక్షించుకోవడానికి గానీ, శత్రువులపై దాడి చేయడానికి గానీ ప్రజలను సమీకరించలేరు. కులం పునాదిగా మీరు ఒక నీతిని గానీ, ఒక జాతిని గానీ నిర్మించలేరు...' కుల వ్యవస్థ మన సమాజంలో సామాజిక, ఆర్థిక అసమానతలను శాశ్వతం చేసింది. ముఖ్యంగా గ్రామాలలో కులం ప్రభావం బలీయమైనది. ఒకరి కులం, ఆ కులం సంఖ్యాధిక్యతలే అన్నిటినీ నిర్ణయిస్తుంది. సంఘంలో మీ సామాజిక హోదాను, రాజకీయ సంస్థల స్వరూపాలను, కార్యకలాపాల తీరుతెన్నులను, వాటి ప్రభావాలను నిర్ణయిస్తుంది. రాజకీయ అధికారం ఏ కులం వారి చేతుల్లో ఉంటే ఆ కులం వారికే ఆర్థిక అవకాశాలు లభిస్తాయి. సాగు భూమి లేదా నివేశన స్థలానికి పట్టా పొందడం లేదా బ్యాంకు రుణం లేదా ప్రభుత్వోద్యోగం లభించడం అన్నది ఒక వ్యక్తి కులం లేదా కులపరమైన సంఖ్యాధిక్యత పైన ఆధారపడి ఉంది. ప్రైవేట్ రంగంలో పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. అనియత/అసంఘటిత రంగంలో లేదా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలలో ఉద్యోగాలు దాదాపుగా యజమాని కులానికి చెందిన వారికే దక్కడం కద్దు. కులాన్ని భారతీయతతో సమం చేయడం చాలా ప్రమాదకరం. అది ఎవరికీ మేలు చేయదు. కుల స్పృహ, కులాధారిత వివక్ష రాత్రికి రాత్రే మటుమాయమై పోతాయనే భ్రమ నాకేమీ లేదు. అయితే కుల వ్యవస్థ అంతానికి దోహదంచేసే ప్రోత్సాహకరమైన, ప్రగతిశీల ధోరణులు మన సమాజంలో విస్తృతమవుతున్నాయి. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, టెలివిజన్, సినిమా, స్వేచ్ఛా విపణి, కమ్యూనికేషన్స్, వలసలు, ప్రయాణాలు కుల పక్షపాతాలను విరిచేస్తున్నాయి. మరి భారతీయతను కులంతో సమం చేయడమంటే ఇన్ని దశాబ్దాలుగా మనం సాధించిన పురోగతిని వెనక్కు మరల్చడమే అవుతుంది. కాలాన్ని వెనక్కి తిప్పగలమా?ప్రతి భారతీయునిలో భారతీయతగా అభివర్ణించదగ్గ లక్షణం ఒకటి ఉందనేది స్పష్టం. అదేమిటో నేను నిర్వచించబోనుబీ వర్ణించడానికి ప్రయత్నించను కూడా. అయితే భారతీయుడుగా ఉండడమనేది, భారతదేశానికి చెందినవాడుగా ఉండడమనేది ఒక అనిర్వచనీయమైన అనుభూతి. భారతీయతను పౌరసత్వంతో సమంగా చేసి తీరాలని నేను దృఢంగా అభిప్రాయపడుతున్నాను. ఒక రాజ్యాంగం నిర్దేశాల ప్రకారం నడిచే రిపబ్లిక్ (గణతంత్ర రాజ్యం) భావనకు అది అనుగుణంగా ఉంటుంది. భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో పరిపూర్ణ విశ్వాసమున్న, ఆ సంవిధాన మౌలిక సూత్రాలకు విధేయత చూపే ప్రతి పౌరుడూ భారతీయుడే.కుల విధేయతల నుంచి భారతీయులను మనం దూరం చేసి తీరాలి. విశ్వజనీన విలువలు అయిన స్వేచ్ఛ, ఉదారవాదం, సమానత్వం, సహనం, లౌకికవాదం, ప్రజాస్వామ్యాన్ని ఔదలదాల్చే విధంగా వారికి శిక్షణ ఇవ్వాలి. ఒక జాతిని నిర్మించడానికి, ఉమ్మడి విలువలను పెంపొందించేందుకు, హక్కులు కాపాడుకునేందుకు, బాధ్యతలు నిర్వర్తించేందుకు, శాంతి సౌభాగ్యాలనుసాధించేందుకు 'పౌరసత్వమే' నిజమైన పునాది. అదే రిపబ్లిక్ భావన సార్థకత కూడా.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో రగడ



చిలకలూరిపేట: చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మెన్ షేక్ రఫానీ అధ్యక్షతన జరిగింది. అజెండాలోని అంశాలను శానిటరీ ఇన్ స్పెక్టర్ ఇస్మాయిల్ చదివి వినిపించారు. అజెండాలోని మొత్తం 39 అంశాలలో 32వ అంశం పై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు దీనిపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం చైర్పర్సన్ అన్ని అంశాలను ఆమోదించామని సమావేశాన్ని ముగించి నట్లు ప్రకటించారు. కౌన్సిల్ సభ్యుల ఆమోదానికి ఉంచిన అజెండాలోని 32వ అంశం చిలకలూరిపేట పురపాలక సంఘపరిధిలోని మంచినీటి చెరువు ప్రక్కన గల 20 ఎకరముల స్థలములో ఫల ప్రదాయని / నీడ నిచ్చు మొక్కలతో ఉద్యాన వనముగా ఏర్పరిచి సదరు ప్రాంతమునకు " ప్రతిపాటి పుల్లారావు పురపాలకసంఘ ఉద్యానవనము " గా నామకరణము చేసి గత కౌన్సిల్ తీర్మానము నెం. 126 ది.31-08-2016వ తేదిన అమోదించియున్నారు. కానీ సదరు స్థలము శ్రీ వేణుగోపీనాథ స్వామి దేవస్థానమునకు సంబధించినది కాబట్టి " శ్రీ వేణుగోపీనాథ స్వామి పురపాలకసంఘ , ఉద్యానవనము " చేయవలసినదిగా చైర్మెన్, గోపీనాథ దేవస్థానము పురుషో త్తమపట్నం పురుషోత్తమపట్నం ప్రజలు అర్జీ ద్వారా కోరియున్నారు. చిలకలూరిపేట పట్టణ సర్వేయర్ వారిచే సర్వే చేసి వారి రిమార్కుల మేరకు చిలకలూరిపేటవారికీ కేటాయించ బడి పోతవరం గ్రామ సర్వే నెం .275 లో దీని స్థలము పూరా విస్తీర్ణం య.49.95 సెంట్లు కలిగియుండి దీనిలో య.36.45 సెంట్ల భూమి భూస్థితి చెరువుగా ఉండిమిగిలిన య.13.50 సెంట్లు భూమి ఖాళీగా ఉండి ఉన్నది. సదరు భూమిలో య.0.50 సెంట్లు అగ్రికల్చర్ మల్టీ పర్పస్ గోడౌన్ నిర్మాణము కొరకు, య .5.00 సెంట్లుభూమిని %జుూ×% హాస్పిటల్ కు కేటాయించు నిమిత్తము %జ=% నెం.25 తేది .30.04.21 ప్రకారము తీర్మానము చేసియున్నారు. మరియు దీనిలో అమృత్ స్కీం క్రింద వాటర్ వర్క్స్ సుమారుగా య.5.00 సెంట్లు నిర్మాణము జరుగుచున్నవి. అవి పోను మిగిలిన స్థలం భూస్థితి ఖాళీగా సుమారు య.3.00 సెంట్లు ఉండి ఉన్నదని తెలిపియున్నారు. అందుపై ప్రస్తుతము మిగిలి ఉన్న భూమి సుమారు య.3.00 సెంట్లకు గత కౌన్సిల్ వారిచే నామకరణము చేయబడిన శ్రీ ప్రతిపాటి పుల్లారావు పురపాలకసంఘ ఉద్యానవనమును రద్దుపరచి శ్రీ వేణుగోపీనాథ స్వామి వారి దేవస్థానమునకు సంబధించినది కాబట్టి ' శ్రీ వేణుగోపీనాథ స్వామి పురపాలకసంఘ ఉద్యానవనము " గా నామకరణము చేయుటకు కౌన్సిల్ వారి దృష్టికి తీసుకొనిరావలసినదిగా శ్రీయుత చైర్మెన్ వారు ఆదేశించియున్నారు. అనంతరం టిడిపి కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు, ఇతర టీడీపీ కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిల్ హాల్ ముందు నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ మున్సిపాలిటీలో దోచుకోవడమే లక్ష్యంగా అధికారులు, వైసిపి నాయకులు పని చేస్తున్నారని విమర్శించారు. సమస్యల మీద అడుగుతుంటే సమాధానం చెప్పలేక మైకులు తీసుకొని వైసిపి కౌన్సిలర్లు అరుస్తున్నారన్నారు. వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా లో అవినీతి జరుగుతోందని విమర్శించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణాల రెన్యువల్ కు నగదు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

## అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు.. తృటిలో తప్పిన ప్రమాదం



అవనిగడ్డ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 30:కృష్ణా జిల్లా అవనిగడ్డ నుంచి పాలకాయ తిప్ప వెళ్ళు బస్సు పాలకాయ గ్రామ సమీపంలో అదుపుతప్పి ప్రక్కనే ఉన్న కాలువలోకి వెళ్ళింది. అదృష్టవశాత్తు ప్రయాణికులకు ఎటువంటి దెబ్బలు తగలలేదు. ఎదురు ఏమి రాకపోయినప్పటికీ బస్సు అదుపు తప్పి పక్కకు వెళ్లడంతో ప్రయాణికులు బస్సు డ్రైవర్ మద్యం సేవించి ఉండవచ్చని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు



మచిలీపట్నం : మచిలీపట్నం కు చెందిన కోమట్ల సురేష్ ఒక మహిళతో సహజీవనం చేస్తూ ఆమె కుమార్తెను గర్భవతిని చేసిన విషయం వెలుగులోకి రావడంతో మూడు నెలల క్రితం ఆ బాలికకు అబార్షన్ చేయించి ఆ బాలికకు వేరొక వ్యక్తితో వివాహం జరుపుటకు ఏర్పాట్లు చేయగా డాక్టర్లు ఆ బాలికకు అబార్షన్ చేయడానికి నిరాకరించడంతో విషయాన్ని గోప్యంగా ఉంచి ఇప్పుడు డెలివరీ నిమిత్తం ఆసుపత్రికి తీసుకు రావడంతో ఈనెల 28వ తేదీ ఆ బాలిక మగబిడ్డకు జన్మనిచ్చింది విషయం బయటకు వచ్చి గందరగోళం అవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిందితున్ని శనివారం అదుపులో కి తీసుకొని ఆ బాలిక తల్లి నుండి ఫిర్యాదు స్వీకరించి నిందితునిపై రేప్, ఫోక్సో కేసు నమోదు చేశారు

## షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కోల్పోయిన వారికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 30:గన్నవరం మండలం ముస్తాబాద గ్రామానికి చెందిన దోమతోటి ఏసురత్నం కుమారుడు దోమతోటి వంశీ గ్రామంలోని ఒక అద్దె ఇంటిలో నివశించుచుండగా ఇటీవల షార్ట్‌సర్క్యూట్ వలన ఆ ఇల్లు కాలిపోయినది. ఆ ప్రమాదంలో కట్టుబట్టలు మినహా ఇంటిలోని అన్ని వస్తువులు కాలి బూడిద అయినవి. తమ ఇంటిస్థలానికి సంబందించిన పట్టా, ఆధార్ కార్డులు, రేషన్ కార్డు మరియు తమ పూర్వీకుల మరణధృవీకరణ పత్రాలు మంటల్లో బూడిద అయ్యాయి. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5,000 ఆ కుటుంబానికి అందించారు. కాలిపోయిన నివాసస్థల పట్టాను తిరిగి ఇవ్వవలసినదిగా మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయం నుండి రేషన్ కార్డు, మరణ ధృవీకరణ పత్రాలను ఇప్పించుటకు అవసరమైన దరఖాస్తులు చేయించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగినది. భవిష్యత్తులో అవసరమైన ఎలాంటి సహాయం అయినా చేస్తానని శాసనసభ్యులు హామీ ఇచ్చియున్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే స్పందించి సహాయం చేసినందుకు బాధితులు ఎమ్మెల్యే వంశీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## విఆర్ కు చందోలు ఎస్ఐ శివయ్య



చందోలు (పిట్లలవానిపాలెం – ప్రజాపాలన) : చందోలు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శివయ్య ను విఆర్ కు పంపిస్తూ బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. చందోలు ఎస్ఐ శివయ్యగా పనిచేస్తున్న శివయ్య పై ఇటీవల వచ్చిన పలు ఆరోపణలపై విఆర్ పంపిస్తూ ఈ మేరకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## మచిలీపట్టణం పార్లమెంట్ అభివృద్ధే నా లక్ష్యం

### ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ మిషన్ ఆవిష్కరణలో బందరు ఎంపీ బాలశౌరి



మచిలీపట్టణం : శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎంపీ లాడ్స్ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి నిధులతో కోటి డబ్బై లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిటీ స్కానింగ్ మెషీన్ ను ప్రారంభించిన బందరు ఎంపీ బాలశౌరి బెల్ సియండి ఆనంది రామలింగం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య నాని, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక, మచిలీపట్నం నగరపాలక సంస్థ చైర్పర్సన్ వెంకటేశ్వరమ్మ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ గత 2 సంవత్సరాలుగా పేదలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి అవసరమైన సీటీ స్కాన్ సౌకర్యం ఆస్పత్రిలో లేనందువలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ తో సమావేశమై ఆసుపత్రిలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి మరియు అవసరమైన వారికి సహాయపడే సిటీ స్కాన్ పరికరాలను ఏర్పాటు చేయాలని కోరానని అందుకు వెంటనే స్పందించిన బెల్ మేనేజ్మెంట్ ఆసుపత్రి వైద్య బృందంతో సంప్రదించి సి యస్ఆర్ నిధుల నుండి సిటీ స్కాన్ పరికరాల సేకరణకు 1.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రజల ఆరోగ్య అవసరతనిమిత్తం బెల్ వారు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఇందుకు తనవంతుగా ఎంపీ ల్యాండ్ నుండి 15లక్షలరూపాయలను మంజూరుచేసినట్లు తెలిపారు. ఇదే కాకుండా రానున్న రోజులలో వివిధ కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో పార్లమెంట్ నియోజకవర్గంలో వైద్య రంగాన్ని ఆధునీకరించి మరింత నాణ్యమైన వైద్యం ప్రజలకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. బెల్ సియండి ఆనంది రామలింగం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందిని గమనించి ఎంపీ గారి అభ్యర్థన మేరకు తక్షణమే దీనిని ఆచరణలోనికి తీసుకునిరావడం జరిగింది అని బెల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటర్‌ప్రైజ్ అయినందున దాని సిఎస్ఆర్ పాలసీ ప్రకారం వివిధ సామాజిక కారణాలకు క్రమం తప్పకుండా మద్దతు ఇస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్టణం శాసనసభ్యులు పేర్ని నాని, కృష్ణ జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక రాము ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, గవర్నమెంట్ హాస్పిటల్ బెల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా బందరు పట్టణంలో ఉన్న భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీని ఆ సంస్థ సియండి ఆనంది రామలింగం తో కలిసి వివిధ విభాగాలను సందర్శించి వివిధ పరికరాలను గురించి ఇంజనీర్ల ద్వారా తెలుసుకున్నారు. బందర్ బెల్ కంపెనీ సందర్శన సందర్భంగా మొక్కలు నాటారు.

## నగరంలో పారిశుధ్య నిర్వహణ తీరు పరిశీలన



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐ.ఏ.ఎస్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శనివారం 23 మరియు 25వ శానిటరీ డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా మైక్రో పాకెట్ ప్రకారం రోడ్లు శుభ్రపరచుట మరియు డోర్ టు డోర్ చెత్త సేకరణ విధానము అడిగితెలుసుకొని పలు ఆదేశాలు ఇచ్చారు. ముందుగా 23వ డివిజన్ పరిధిలోని సి.వి.ఆర్ మున్సిపల్ హైస్కూల్ నందు నిర్మాణములో ఉన్న తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి ఎన్ని క్లాసు రూమ్లు నిర్మిస్తున్నది ఎప్పటికి పూర్తి అయితాయి తదితర వివరాలు అడిగితెలుసుకొని నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయునట్లుగా చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సి.వి.ఆర్ స్కూల్ రోడ్ నందు రోడ్లు శుభ్రపరచు విధానము పరిశీలించిన సందర్భంలో కోటు వద్ద డెబ్రిష్ దానిపై చెత్త మరియు వ్యర్ధములు ఉండుట గమనించి చెత్తను తొలగించుట మరియు సదరు డెబ్రిష్ ను తొలగింపుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి 25వ శానిటరీ డివిజన్ పరిధిలోని ఏలూరు రోడ్, సీతారామపురం, కొత్తవంతెన తదితర ప్రాంతాలలో ప్రధాన రోడ్లు శుభ్రపరచు విధానము మరియు మైక్రో పాకెట్ ప్రకారం ఆయా ప్రదేశాలలో అంతర్గత రోడ్లు శుభ్రపరచుట మరియు నివాసాల నుండి చెత్త సేకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంలో పలు చోట్ల రోడ్ల పై చెత్త మకామ్ లు ఉండుట గమనించి ఇంటింటి చెత్త సేకరణ జరుగుతున్నప్పటికీ స్థానికులు ఎవరు రోడ్లపై చెత్త పడవేయకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాస్, డి.వై.ఇ.ఓ ఇన్ ఛార్జ్ కె.వి.వి.రాజు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.జి.గీతబాయి, హెల్త్ ఆఫీసర్ డా.రామకోటీశ్వరరావు మరియు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ పట్టణంలో అభివృద్ధి పనులు కోసం నేడు స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పట్టణంలోని యన్ యస్ పి కాలువ కట్టల పనులు, యన్ యస్ పి స్థలంలో నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్ ప్లాన్ ను, మరియు వినుకొండ పట్టణంలోని గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్టేడియం స్థలాలను వారు పరిశీలించారు. వినుకొండ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా వినుకొండ కొండ పై గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నిర్మిస్తున్న ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించేందుకు అధికారులతో పాటు తానే స్వయంగా రంగంలోకి దిగి పనులను పరిశీలించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తో పాటు వినుకొండ నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ పద్మావతి సమీక్ష సమావేశం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 30:గుడివాడ పట్టణ పరిధిలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రతినిధులతో ఆర్డిఓ పద్మావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు రుణ మంజూరు శాతాన్ని ఆర్డీవోకు తెలియజేశారు. రెండు బ్యాంకులు రుణాలు మంజూరు చేయకపోవడంతో, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాల్సిందేనని ఆర్డిఓ స్పష్టం చేశారు. డిసెంబర్ నెల పూర్తయ్యేలోపు లబ్ధిదారులకు టిడ్కో ప్లాటు అప్పగించాలన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, ఫ్లాట్లలో మౌలిక వసతుల కల్పనపై వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డిఓ తెలిపారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకర్లు కూడా స్పందించి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని ఆర్డిఓ పద్మావతి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాదాసు వెంకట లక్ష్మి, మెప్మా పిడి విశాలాక్షి, అధికారులు, పలు బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వస్త్ర దానం






గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 30 : ఆర్కే ఫౌండేషన్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 35 వార్డ్ లోని సచివాలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, పంచలు, టవల్స్ పంపిణీ చేయడం జరిగింది . దాసరి అలంకార్ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమ నిర్వహణ జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్. వి నారాయణ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు బొగ్గరపు తిరుపతయ్య, వాసవి క్లబ్ జిల్లా కార్యదర్శి మోహన్ బాబు , శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ , హైమా మాన్విత ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి షర్మిల రాణి , భీమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు టి ఎన్ వి సాంబశివరావు , విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి భవిరి శంకర్ నాథ్ , వాకర్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ దోరడ్ల శ్యామ్ బాబు , ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి సాయి సుబ్రహ్మణ్యం , భాగవతుల కోదండపాణి దంపతులు, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, రాపర్ల సూర్యనారాయణ, ఫౌండేషన్ కో చైర్మన్ కొల్లా బత్తుల శ్యామ్ కుమార్, శ్రీను, పల్లపోతు శ్రీనివాసరావు , సచివాలయ అడ్మిన్ శ్రీనివాస రావు వారి ఆఫీస్ సిబ్బంది,నిల్లా బసవ నాగన్న గారు, విశ్రాంత ఉపాధ్యాయులు వసంతరావు , అప్ప జిల్లా కోశాధికారి అర్జా ప్రసాద్ గారు పాల్గొన్నారు.

## మూలంరెడ్డి ఓబుల్ రెడ్డికి ఘన నివాళి అర్పించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ఏప్రిల్ 30.(ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని గత 25 ఏళ్లుగా వైద్య వృత్తిలో అంటిపెట్టుకొని ఉన్న సుస్మిత ఆర్తో అండ్ ట్రామా కేర్ ఆస్పత్రి స్టాఫ్.. థియేటర్ అసిస్టెంట్ మూలంరెడ్డి ఓబుల్ రెడ్డి .. శనివారం ఉదయం అనారోగ్య కారణాలతో తుదిశ్వాస విడిచారు. తిరుపతి పర్యటనలో ఉన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ఆయన మరణవార్త వినగానే హుటాహుటిన బయలుదేరారు. యడ్లపాడు మండలం సొలస గ్రామంలో ఓబుల్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన మృతదేహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు. ఓబుల్ రెడ్డి గారి మృతదేహన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ సభను విజయవంతం చేయండి: ఎమ్మెస్పీ నేతలు పిలుపు




కావలి ఏప్రిల్ 30 ప్రజాపాలన ప్రతినిధి :నూతనంగా ఎన్నికైన జాతీయ ,రాష్ట్ర ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ కర్యవర్గం మే 3 న నెల్లూరుకు విచ్చేస్తుందని వీరి అభినందన సభను జయప్రదం చేయాలని ఎమ్మెస్పీ నేతలు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ,అక్కిలగుంట యేసు మాదిగ పిలపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈ నెల 18 న గుంటూరు లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చూచనల మేరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ,మాదిగ విధ్యార్థి ఫెడరేషన్ నూతన జాతీయ, రాష్ట్ర కార్యావర్గాన్ని ఎన్నుకోవటం జరిగిందన్నారు. అయితే నూతనంగా ఎన్నికైన జాతీయ ,రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అద్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, రుద్రవరం సురేష్ మాదిగ,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అద్యక్షుడు బెనర్జీ మాదిగ ,కార్యావర్గ సభ్యులకు మే 3న నెల్లూరులోని అంబెద్కర్ భవన్ లో అభినందన సభ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సభను నియెజకవర్గంలోని నాలుగు మండలాల్లో ని మాదిగ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఫ్ అధ్యక్షడు చేవూరు భరత్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చేవూరు సాయిరాం ఎమ్మెస్పీ నాయకులు చేవూరు కిరణ్ మాదిగ ,కత్తి శివకుమార్ మాదిగ ,మంద మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ జలసంధిని ఈదిన విజయవాడ స్విమ్మర్లకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు అభినందనలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : భారత్, శ్రీలంక మధ్యనున్న పాక్ జలసంధిని ఈదిన విజయవాడ స్విమ్మర్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణుని శనివారం ఆంధ్రప్రభ కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయంగా ఇనుమడింపచేసిన స్విమ్మర్లు బి.అలంకృతి(13), స్పందన(19), టి.సాత్విక్ (15), కె.జార్జ్(16), కె.జాన్సన్(16), పి.రాహుల్(18) లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కు చెందిన ఈ జట్టు ఈనెల 22 వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంటకు శ్రీలంక తీరం నుంచి ఈత ప్రారంభించి 9 గంటల 28 నిమిషాల 27 సెకన్లకు (30 కి.మీ. లక్ష్యం) రామేశ్వరంలోని ధనుష్కోటికి చేరుకున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. హెడ్ కానిస్టేబుల్, ఎన్.ఐ.ఎస్ కోచ్ తులసి చైతన్య శిక్షణలో ఈ జట్టు రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సొంతం చేసుకోవాలని, అంతర్జాతీయంగా రాణించాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉమ్మడి కృష్ణా జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ



కారంపూడి..ఏప్రిల్30...ప్రజాపాలన...ప్రతినిధి. : పట్టణము లో నీ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద వాగిచర్ల వెంకటేశ్వర్లు ధర్మపత్ని పద్మావతి కుమారుడు ఈశ్వర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 100 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు వాసవి సేవాదళ్ వారు మాట్లాడుతూ వేసవికాలంలో మజ్జిగ పంపిణీ పంపిణీ చేయడం పట్ల మండల ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని వారు అన్నార ఈ కార్యక్రమంలో వాగి చర్ల సత్యం, వాగి చర్ల జోష్ణ, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బవిరి శెట్టి రామారావు, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ మహిళ విభాగ్ అధ్యక్షురాలు గుండా మల్లేశ్వరి, ట్రెజరర్ మాడిశెట్టి లతా, కోఆర్డినేటర్ సూరే పరిమళ ఆర్గనైజర్ సూరే గీత ప్రసన్న, ఉపాధ్యక్షులు భవనారి అనంత, జక్క శ్రీదేవి, అడిషనల్ ట్రెజరర్ మండవ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న వాహనా దారులు



(ప్రజా పాలన ప్రతినిధి)30 : పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని కళ్యాణి హొటల్ నుంచి బంగ్లా మీదుగా రామకృష్ణ థియేటర్ వరుకు ఆటోవాలాలు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. సాధారణంగా రోడ్డుకు ఓ పక్కన ఆటోలు నిలిపితే పరవాలేదు. అడిగేవారు ఎవరు లేనట్లుగా రోడ్డుమీద ఇష్టానుసారంగా ఆటోలు నిలిపి ఉంచుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారు. అదేమిటి అని మిగతా వాహనదారులు అడుగుతుంటే మీ పని మీరు చూసుకోవాల్సిందే గా ఆటోవాలాలు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. ముఖ్యంగా ఈ రోడ్డులో ట్రాఫిక్ రద్దీ ఎప్పుడు నిరంతరంగా ఉంటుంది. ఈ విషయం తెలిసి కూడా ఆటోవాలాలు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడంతో మిగతా వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఓ పక్కన ఆటోలు నిలిపి ఉంచుకోవాలని కోరుతున్నారు.

## దుష్ప్రచారాలను నమ్మవద్దు: చిలకలూరిపేట నియోజకవర్గ ఐ-టి.డి.పి సభ్యులు



ఇరవై మూడు సంవత్సరాల రాజకీయ ప్రస్థానం, మచ్చలేని రాజకీయ జీవితం, 15 సంవత్సరాలు శాసనసభ్యుడిగా, ఐదు సంవత్సరాలు మంత్రిగా, తొమ్మిది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అన్నీ తానై కార్యకర్తలకు అండగా సమర్థవంతమైన నాయకత్వంతో నాయకుడిగా ఎదిగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు, గౌరవనీయులు మాన్య శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారిపై గడచిన మూడు సంవత్సరాల కాలంగా పార్టీ మారుతున్నట్లు దుష్ప్రచారం చేసి...చేసి అలసిపోయినట్లున్నారని, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రత్తిపాటి పార్టీ మారరు అనే నిర్ణయానికి వచ్చిన అధికార పార్టీ నాయకులు మరో కొత్త దుష్ప్రచారానికి తెరతీసారు. చిలకలూరిపేట శాసనసభ్యురాలు కొత్తగా మంత్రి అయిన ఆ మహిళ తనకు మంత్రి పదవి వచ్చిన సందర్భంగా వీఐపీ మహిళలకు ఇచ్చిన పార్టీలో ప్రత్తిపాటి సతీమణి వెంకట కుమారి గారు కూడా ఉన్నట్లు కొన్ని వైసిపి వెబ్ సైట్స్ ద్వారా కల్పిత కథనాలు అల్లడమే కాకుండా కట్టుకథలు ప్రచారం చేశారు. ఒక సాధారణ మహిళగా, గృహిణిగా తనపై ఉన్న కుటుంబ బాధ్యతలను నెరవేరుస్తూ రాజకీయాలకు దూరంగా ఉంటున్న ప్రత్తిపాటి పుల్లారావు గారి సతీమణి వెంకట కుమారి గారిపై ఇలాంటి దుష్ప్రచారాలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు అనడానికి గతంలో మీరు పార్టీ మారుతున్నారంటూ చేసిన దుష్ప్రచారాలే ఒక ఉదాహరణ. ఇలాంటి వ్యక్తులు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ఆయనలోని ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మ స్థయిర్యాన్ని, దెబ్బ కొట్టలేరని హెచ్చరిస్తున్నాం. ఇలాంటి కథనాలు ప్రసారం చేసిన వెబ్ సైట్ల పైనా, మీడియా సంస్థ పైనా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని, వీటి వెనక ఉండి కథ నడిపిస్తున్న వారిపై కూడా పరువు నష్టం దావాలు వేయబోతున్నామని తెలియజేశారు.

## రాజమండ్రి రూరల్ కాతేరు గ్రామంలో పర్యటన చేసిన రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్



రాజమండ్రి రూరల్ :ప్రజాపాలన ప్రతినిధి:కాతేరు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం నాడు ఉదయం దోభిఖాన, దాసరి నగర్, మిలిటరీ కాలనీ, శాంతినగర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు.ముందుగా కాతేరులో గల దోభిఖాన ప్రాంతాన్ని పరిశీలించారు ఆనంతరం రజక సంక్షేమ సంఘం సభ్యులు ప్రెసిడెంట్ జొన్నడ పోశయ్య, టేకి గిరిబాబు, శివాజి లు దోభిఖానలో వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని చందన నాగేశ్వర్ కి వివారించారు,పంచాయితీ కార్యదర్శితో దోభిఖాన అభివృధికి ఉన్న ప్రహరీ గోడ, షెడ్డు నిర్మాణానికి ఉన్న అవకాశాల గురుంచి చర్చించారు.ఆనంతరం దాసరి నగర్ లో స్థానికులు డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని ఫిర్యాదు చేశారు, దాసరినగర్ లో పర్యటన చేసిన చందన నాగేశ్వర్ ప్రాంతంలో పర్యటన చేసి డ్రైనేజీ సమస్యని పంచాయితీ కార్యదర్శితో చర్చించిడ్రైన్లను పూడిక తొలగించాలని తెలిపారు.శాంతినగర్ లో గల స్మశాన వాటికను పరిశీలించారు, స్మశాన వాటిక భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఫిర్యాదు చేశారు, చందన నాగేశ్వర్ మండల తహశీల్దార్ తో ఫోన్ లో మాట్లాడి స్మశాన వాటిక ను సర్వే చేయాలని కోరారు.జల్ జీవన్ మిషన్ ద్వారా చేపడుతున్న వాటర్ ట్యాంకులు మరియు గ్రామ సచివాలయలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాల స్థితిగతులపై పంచాయతీ కార్యదర్శి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు , వైస్సార్సీపీ నాయకులు ఆచంట సుబ్బారాయుడు, సొసైటీ ప్రెసిడెంట్ కళ్యాణ్, కె.నాగేశ్వరరావు, యేజ్జు వాసు, పెనుమాక సునీల్, మద్ద దుర్గారావు, కొల్లి సుందర్, కొల్లి నాని,చీకట్ల రంజిత్, తాడి ఆనంద్,రాజేష్ ,వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ అభివృద్ధికి చంద్రబాబు కృషి

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.ఏప్రిల్ 30.(ప్రజాపాలన ప్రతినిధి) : వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లిం సోదరులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని,కానీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసిందని కాని ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం రంజాన్ తోఫాను రద్దు చేశారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆరోపించారు.నరసరావుపేట పట్టణంలో శుక్రవారం సాయంత్రం స్థానిక కడియాల హాస్పిటల్స్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు డా.కడియాల వెంకటేశ్వర్ రావు,పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పరిపాలనలో మసీదులు అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించి,మైనార్టీలకు రాజకీయంగా, సామాజికంగా,ఆర్థికంగా,అభివృద్ధి కోసం నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో కృషి చేశారన్నారు.ముస్లిం సోదరులకు టీడీపీ ఎప్పుడు అండగా నిలుస్తుందన్నారు.ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ఒక్క రూపాయి రుణం కూడా ఇచ్చిన దాఖలాలు లేవున్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాల నుంచి నన్ను ఎంతగానో ఆదరిస్తున్న ముస్లిం సోదరులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.ముస్లిం సోదరులకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. పవిత్ర రంజాన్ మాస సందర్భంగా ముస్లిం సోదరీ సోదరులు మసీదుల్లో నమోదు చేసుకునే సమయంలో విద్యుత్ కోతలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరలు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయ పరిధిలో ప్రతి ఇంటినీ సిబ్బంది సందర్శించాలి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగులలో జవాబుదారీతనం పెంచేందుకుగానూ ప్రతినెల నాలుగో శుక్ర, శనివారాల్లో సిటిజన్ ఔట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 31 వ డివిజన్ పసుపుతోటలో నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి శనివారం సిటిజన్ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న సేవలపై ఇంటింటికి తిరిగి ఆరా తీశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే సిటిజన్ ఔట్రీచ్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఇందులో భాగంగా వాలంటీర్లు మరియు సచివాలయం సిబ్బంది కలిసి అర్హత గల ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటినీ సందర్శించి పథకాల అమలు తీరుపై వాకబు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి పాత చిన్న పైపులైన్ల స్థానంలో నూతనంగా పెద్ద పైపులైన్లను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. గులాబీ తోట వీధిని ఒక మోడల్ గా చేసుకుని చివరి గడప వరకూ యూజీడీ కనెక్షన్ ఇవ్వాలన్నారు. అనంతరం మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్.యు.బి) పనులను పరిశీలించారు. కరోనా కారణంగా పనులు కొంత జాప్యం జరిగినట్లు మల్లాది విష్ణు వివరించారు. త్వరలోనే పనులను పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ సిటిజర్ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి గ్రీవెన్స్ స్వీకరించినట్లు తెలిపారు. అలాగే గడపగడపకూ తిరిగి స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పించినట్లు వివరించారు. ప్రతిఒక్కరూ చెత్తను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా తడి, పొడి, ప్రమాదకర చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనాల్లో వేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో విజయవాడ నగరం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ కె.బాలాజీ, ఈఈ శ్రీనివాస్, డీఈ గురునాథం, నాయకులు బెజ్జం రవి, మానం వెంకటేశ్వరరావు, బాలవర్దన్ రావు, శనగ శెట్టి హరిబాబు, అంగిరేకుల విజయ్, దేవినేని సుధాకర్, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్స్ సేవలు అభినందనీయం



కారంపూడి, ఏప్రిల్28 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని కాచవరం. ఇనుపరాజపల్లి. బట్టువారి పల్లి. గాదేవారిపల్లి.చిన కొదమ గుండ్ల. మరియు వేపకంపల్లి గ్రామాలలో అభ్యుదయ పనితీరు కలిగిన వాలంటీర్ల అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారికి అందించనున్న సేవ వజ్రా. సేవరత్నా . సేవా మిత్ర. లని అందించి వారిని సన్మానించే అభినందన సభకు ప్రభుత్వ విప్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు వైస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యనుముల మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం సేవా వజ్రా. సేవామిత్ర. సేవా రత్న. లకి ఎంపికైన వాలంటీర్లకు మెమోంటోల తో పాటు వారిని దృశ్యాలతో ఘనంగా సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కులమత బేధాలు లేకుండా వారి ఇంటి వద్దకే ప్రభుత్వ పతకాలు తెచ్చి పేద ప్రజలను పథకాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కోడి కూయక ముందే తెల్లవారుజామున ఇంటి వద్దకు వచ్చి నిద్రలేపి వారికి పింఛన్ చేతిలో పెట్టి వారి కుటుంబ సభ్యుడిలో ఒకడిగా మెలుగుతూ అర్హులైన పేద ప్రజలకు మీ వెంటే మేముంటాం అంటూ వారికి భరోసా కల్పిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం వారి ఇంటి వద్దకే చేరవేస్తూ ఒక సైనికుడిలా పని చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు పెద్ద కొడుకు లాగా వారి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు కోసం ఎంతో శ్రమిస్తున్న ఆయన వెంటే నడుస్తూ ఆయన బాటలోనే పయనిస్తూ అవినీతికి ఎక్కడ తావే లేకుండా చేయడమే తమ ధ్యేయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాస్ రెడ్డి. ఎంపీడీవో బాలునాయక్. జెడ్పిటిసి షేక్ షఫీ. మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు మరియు గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జె ఎన్ టి యూ అధ్వర్యంలో వేవ్స్ అండ్ యుంటీనా డిజైన్స్ పై అవగాహన




నరనరావుపేట.ఏప్రిల్ 30.(ప్రజాపాలన ప్రతినిధి) : జె ఎన్ టి యూ నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫైనల్ ఇయర్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విద్యార్థులకు జె ఎన్ టి యూ అనంతపురం విశ్వవిద్యాలయ అనుబంధ యూనివర్శిటీ కాలేజీ అఫ్ ఇంజినీరింగ్ పులివెందుల హెడ్ అఫ్ ది డీపార్ట్మెంట్ ప్రొఫెసర్ రమణా రెడ్డి రీసెంట్ అడ్వాన్సస్ ఇన్ మైక్రో వేవ్స్ అండ్ యాంటీనా డిజైన్స్ మరియు రెండవ గెస్ట్ లెక్చర్ ఎంబెడెడ్ సిస్టమ్స్ అనే అంశం పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. నాణ్యమైన ప్రాజెక్టులు చేసేందుకుచివరి సంవత్సరం బీటెకు ఉపయోగపడేయాంటెన్నాల డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చివరి సంవత్సరం మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు , వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శోభన్ బాబు, విభాగ అధిపతి డాక్టర్ గంగాధర్ పాల్గొన్నారు .

## "ప్రతి విద్యార్థి కోర్ ఇండ్రస్టీ వైపు చూడాలి"




నరసరావుపేట.ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : జె ఎన్ టి యూ నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల డిపార్ట్మెంటు అఫ్ ఎలిట్రికల్ ఇంజినీరింగ్ విభాగం వారు నిర్వహించిన vidyoth 2K22 టెక్నీకల్ ఫెస్ట్ కు ముఖ్య అతిథిగా దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక టైం ప్లానింగ్ తో హార్డవర్క్ చేసి ఎక్కడ చదవాలో అక్కడే చదవాల ని అన్నారు. మొదటి సంవత్సరం లోనై తన కేరియర్ లో ఏమి ఉద్యోగం సాధించాలో నిర్ణయం తీసుకోవాలని చివరి సంవత్సరం లో నిర్ణయం తీసుకోకూడదు మరియు చుదువులో భావన ముఖ్యమైనది అని మనము చేయదగినది ఏమిటి చేయలేనిది ఏమిటి అలోచించి విద్యార్థికి చదువుతో టెక్నీకల్ నాలెడ్జి ఉంటె అది భవిషత్ కి ఉపయోగ పడుతుంది తెలిపేరు .ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ %ఎష్ట్ర% శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక టీచర్ కి తన విద్యార్థి సాధించిన అభివృధే నిజమైన ఆనందం అని ఇలాంటి టెక్నీకల్ ఫెస్ట్ భవిషత్ విద్యుత్ రంగంలోని మార్పులకు ఉపయోగపడతాయి అని తెలిపారు .ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శోభన్ బాబు, ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ వై ఎస్ కిషోర్ బాబు, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్స్ డాక్టర్ ఎం రవీంద్ర బాబు, డాక్టర్ కె విమల్ కుమార్, స్టూడెంట్ కో ఆర్డినేటర్ డేనియల్ మరియు వివిద విభాగ అధిపతుల అద్యాపక అధ్యాపకేతర సిబ్బంది వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పుస్తకాలు చదివే వయసులో పుస్తెల భారం వద్దు: ఐసిడిఎస్



నరసరావుపేట.ఏప్రిల్ 30.(ప్రజాపాలన ప్రతినిధి) : బాల్య వివాహాలు జరిపించడం చట్ట రిత్యా నేరం.. పుస్తకాలు చదివే వయసులో పుస్తెలభారం వద్దు..అందరూ చదవాలి, అందరూ ఎదగాలి, బాల్య వివాహాలు వద్దు అని వాటివల్ల కలిగే నష్టాలు గురించి సూపర్వైజర్ . జయలక్ష్మి వివరించారు.. మండలము లోని లింగంగుంట్ల. 2 గ్రామ సచివాలయ పరిధిలోని అంగన్వాడీ 1 కేంద్రము నందు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపినా ప్రొత్సహించినా 2 సం// లు జైలుశిక్ష 1లక్ష రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సచివాలయ సిబ్బంది వేము,విజయ లక్ష్మి, శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు మల్లీశ్వరి, పద్మావతి, రమాదేవి, పార్వతి, విజయ కుమారి, అంగన్వాడీ సహాయకులు మల్లేశ్వరి, వాలెంటీర్లు రేణుక దేవీ, సుజాత, తదితరులు పాల్గొన్నారు..

## పట్టణాన్ని విద్య హబ్ గా మారుస్తా: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 30 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని, శ్రీమతి గేంటెల శకుంతలమ్మకళాశాల 54 వార్షికోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని మాట్లాడుతూ దాదాపు ఐదు దశాబ్దాలుగా ఎందరో విధ్యార్థులకు ఉజ్వాలమైన భ విష్యత్ అందించిన దేవాలయం ఈ కళాశాలని, ఈ విద్యాలయం ద్వారా వచ్చిన వారు రాజకీయ నా య కులుగా,డాక్టర్లు, ఇంజనీర్లు, కాంట్రక్టర్ లు మరెన్నో ఉన్నతాధికారులు అయ్యారని,ఎందరో మేధావులకు ఓనమాలు అందించిన విద్య కర్మాగారం అని ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన ఈ విద్యాలయంలో చదువుకోవ డం గొప్ప వరం అని,మీరు కూడా మాలాగా గొప్పగా ఎదగాలని, కళాశాలలో రానున్న రోజుల్లో మన జి ల్లా లోనే ఎక్కడ లేని విధంగా పీజీ సెంటర్ కూడా తీ సు కుని వస్తామని, ప్రస్తుతం ఈ కళాశాల తో మాకుఉన్న అనుబంధం విడదీయరానిది అని ఇప్పటికే క ళాశా లలో విద్యార్థులకు అనేక వసతులు కల్పించా మ ని ఇంకా మరిన్ని సదుపాయాలు కల్పించి కార్పోరేట్ క ళాశాల కు దీటుగా మన కాలేజ్ ను అభివృద్ధి చేసు కుద్దామని, విద్యార్థులు, ఉపాద్యాయుల సలహాలు సూచనలతో భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరో హించాలని కోరుకుంటూ మీ అందరికీ మరోసారి కళా శాల వార్షికోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారుఈ కా ర్యక్రమంలో ,ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,పాలక వర్గ స భ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికారికంగా వేసుకున్న ఉప్పు నీటి బోరు బావులను 10 రోజులలో తొలిగించక పోతే నిరాహార దీక్ష చేస్తాం: మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ డిమాండ్

భూగర్భ జలాల అధికారులు ఈ ఉప్పునీటి బోరుబావులు అనుమతులు మంజూరు చేయలేదని చెబుతున్నారు. వాల్టా యాక్ట్ 2005 ప్రకారం రెవిన్యూ వారి అనుమతులు లేకుండా ఉప్పునీటి బోర్లు ఎలావేసుకున్నారు. ఉప్పునీటి బోరు బావులను తొలిగించే అధికారం తహశీల్ధార్ మరియు వాల్టా మండల అధికారి వారికి కలదని డిప్యూటీ డైరెక్టర్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏలూరు వారు చెబుతున్నారు. రొయ్యల చెరువుల కొరకు అనధికారికంగా వేసుకున్న ఉప్పు నీటి బోరు బావులను 10 రోజులలో తొలిగించక పోతే నిరాహార దీక్ష చేస్తాం. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ డిమాండ్ పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు పట్టణం తహశీల్ధార్ కార్యాలయం వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాలమహానాడు



రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ మాట్లాడుతూ, పాలకొల్లు మండలం వాలమర్రు, కమ్ము, అరట్లకట్ట, వెంకటాపురం, గవరపేట బల్లిపాడు, దగ్గులూరు, శివదేవునిచిక్కాల, తిలపూడి గ్రామాల మీదుగా వెళ్తున్న రాపాక ఛానల్ పంటకాలువ ను అనుకోని రొయ్యల చెరువులు నిర్వహిస్తున్నారని, ఈ రాపాక ఛానల్ మీదుగా పైన తెలిపిన గ్రామల ప్రజలు మరియు పశువులు త్రాగునీరు అవసరాలకు మరియు పంట పొలాలకు రైతులు ఈ కాలువ పై ఆధారపడి యున్నారని, ఈ చెరువులలో అనేక మందులు, కెమికల్స్ రొయ్యల సాగుకు ఉపయోగించుట వలన చెరువులో నీరు కలుషితమయి రొయ్య పంట అయిపోయిన తర్వాత కలుషిత నీరు పంటకాలువలోకి వదిలేయటం వలన, మరియు రొయ్యల చెరువులు పంటకాల్వను అనుకుని ఉండటం వలన చెరువులోని నీరు పంటకాల్వలోకి ఇంకిపోయి, నీరు కలుషితమయి, ప్రజలు త్రాగునీటికొరకు తీవ్ర ఇబంది పడుచున్నారు ప్రస్తుతం ఈ కాలువ నీరు కలుషితం అవడం వలన ఈ గ్రామాల ప్రజలు పాలకొల్లు ప్రతిరోజు వెళ్లి త్రాగునీరు తెచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ధర్నా అనంతరం పాలకొల్లు తహశీల్ధార్ మమ్మి గారికి వినతి పత్రం అదించారు. అంతే కాకుండా జీవో నెం: 7 16-03-2013 నియమ నిబంధనలు ఉల్లంఘించి బోర్లు వేసి అనధికారికంగా రొయ్యల సాగుచేస్తూ, కలుషిత నీరుని పంటకాలువలోకి వదులుతూ, రాపాక ఛానల్ పంటకాలువ ను కలుషితం చేస్తున్న యజమానులు పై తగ్గుచర్యలు తీసుకొని, అనధికారికంగా వేసుకున్న ఉప్పు నీటి బోర్లను తొలగించి, ప్రజల, పశువుల మరియు పంట పొలాల ను పరిరక్షించ వలసినదిగా కోరారు 10 రోజుల వ్యవధిలో ఈ ఉప్పునీటి బోరుబావులు తొలిగించకపోతే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్ణి జోగయ్య, జిల్లా అధ్యక్షులు గుండె నగేష్, గాది రవి, గుమ్మాపు రవిబాబు, పాలపర్తి కృపానంద్, సరేళ్ళ శ్రీనివాస్, వడ్లపాటి అంబెడ్కర్ గుజ్జుల నిరీక్షణ రావు, పీతల స్వామీ, పార్శి వెంకటరత్నం, ఏనుగుపల్లి శేఖర్, నల్లి జయరాజు, మద్దా జయపాల్, నల్లి నాగరాజు, బండారు బాల సుందరం, తోట నాగేశ్వర రావు, పెనుమాల రాజ్ కుమార్, బత్తుల కృష్ణ, ఈదా సాయి కిరణ్, సికిలే సంపూర్ణ బాబు, పెనుమాల బన్ను వర్ధనపు మోసే, సరేళ్ళ రఘు, జ్యోతిబాబు, వెంకట్, బుడితి నవీన్, నక్కా సుధీర్, మైలే బాను తేజ, నక్కా ప్రవీణ్, విపర్తి నరేష్, గంటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో తేదేపా 'బాదుడే బాదుడు' కార్యక్రమం



నరసాపురం, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నరసాపురం మండలం సీతారాంపురం సౌత్, రుస్తుంబాద గ్రామాలలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని కరెంటు నిల్లు- చార్జీలు ఫుల్లు, జగన్మోహన్ రెడ్డి అవినీతికి అంతంలేదు- రాష్ట్రంలోని ఆడబిడ్డలకు రక్షణలేదు, చిత్తశుద్ధిలేని చెత్త ప్రభుత్వం- చెత్త పనులపై బలవంతపు వసూళ్లు అనే నినాదాలతో కూడిన బాదుడే బాదుడు కరపత్రాలను గ్రామ ప్రజలకు పంచుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం, బీసీ సెల్ అధ్యక్షుడు గుత్తుల రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంధి నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు నక్కా ఆనందబాబు, లక్ష్మణేశ్వరం ఎంపీటీసీ శీలం హరికృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు నల్లూరి సూర్యనారాయణ, శంకరపు వెంకటేశ్వర్లు, మన్నె ఏసుబాబు, మెరుపే మోజెస్, దొంగ పద్మారావు, మీసరపు భాస్కరరావు, మీసరపు సువార్తమ్మ, నవరత్నం, కొల్లాటి రాజు, రావి వీరాస్వామి, కొప్పాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే జగనన్న భూ రీసర్వే



నరసాపురం, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): భూసమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తలపెట్టిన జగనన్న సమగ్ర భూసర్వే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తహసిల్దార్ కందుల బాజీ సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరసాపరం మండలం కంసాలిబేతపూడి గ్రామం జగనన్న భూ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికయిందని, భూ రీసర్వే కూడా దాదాపుగా పూర్తి కావచ్చిందని తెలిపారు. సరిహద్దు రాళ్ళను కూడా అందుబాటులో ఉంచామని రైతుల సహకారంతో త్వరలోనే వాటిని పాతించనున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఇటీవల గ్రామంలో రైతులకు అవగాహన, సందేహాల నివృత్తి కార్యక్రమం నిర్వహించామని రెవెన్యూ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా తమ కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, దిగువస్థాయి సిబ్బంది సహకారంతో మండలాన్ని జిల్లాలో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నామని తహసిల్దార్ తెలిపారు. గ్రామ, వార్డు, మీసేవల నుంచి అందే వివిధరకాల దరఖాస్తులను నిర్దిష్టమైన సమయంలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## ఎస్పీని కలిసిన తోట సీతారామలక్ష్మి



భీమవరం, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి టిడిపి నేతలతో కలిసి పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యు. రవిప్రకాష్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రశాంతమైన పశ్చిమగోదావరి జిల్లాకు తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బొక్కా సూరిబాబు, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు మద్దుల రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ లక్ష పని దినాలు సాధించాలి: కలెక్టర్ డా. మాధవీలత




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డా.కె.మాధవిలత అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఉపాధి హామీ పనులు, జలకళ, టాక్స్ కలెక్షన్స్, విద్యాదీవెన, హౌసింగ్ తదితర అంశాలపై డ్వామా పిడి ఏ. వెంకటలక్ష్మి తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పనులు ఏమేమి ఉన్నాయో తెలుసుకొని అందుకు అనుగుణంగా ఆయా పనులకు ప్రాధాన్యత ఇస్తే సక్సెస్ సాధించగలన్నారు. రబీ సీజన్ పూర్తి అయ్యిందని, ప్రోగ్రామ్ అధికారిగా పనులు కల్పించాల్సిన బాధ్యత ఎంపిడివో లదే అన్నారు. క్షేత్రస్థాయిలో పనుల వివరాలు తెలుసుకుని లక్ష్యాలపై ప్రణాళిక సిద్ధం చెయ్యాలన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు నివేదిక ఇవ్వాలి. మండల పరిధిలో సాధించిన ప్రగతి విశ్లేషణ చేశాను 16 నుంచి 156 శాతం వరకు లక్ష్యాలను సాధించినట్లు తెలుస్తోంది.. ఇందులో వాస్తవం లేదని తదుపరి తెలిస్తే వాటికి బాధ్యత ఎంపీడీఓ లదే అన్నారు. గోపాలపురం, అనపర్తి మండలాల్లో సగటు వేతనాలు చెల్లింపులో తక్కువగా ఉండడానికి కారణమేమిటని అడిగారు. బిక్కవోలు లో కేవలం 412 పనిదినాలు లక్ష్యం సాధించడడంపై వివరాలు తెలుసుకుని, ఇంత తక్కువ లక్ష్యం కోసం ఇంత మంది సిబ్బంది అవసరమా అని ప్రశ్నించారు. పనీతీరును మెరుగుపరుచుకోవడానికిచొరవచూపాలన్నారు. కడియం, బిక్కవోలు, రాజమహేంద్రవరం రూరల్ పరిధిలో లక్ష్యాలు తక్కువగా సాధించడం పై వివరణ కోరారు. జిల్లాలో ఎక్కువ పనిదినాలు లక్ష్యాలను నిర్దేశించుకున్న రంగంపేట, రాజానగరం, కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాల్లో లక్ష్యాలను చేరడానికి నిర్దేశించుకున్న ప్రణాళికలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. తక్కువ వేతనాలు చెల్లింపులు జరుగుతున్న గోపాలపురం, దేవరపల్లి మండలాలు సగటు చెల్లింపులు స్థాయి పెరిగేలా చూడాలన్నారు. రుసుము సర్టిఫికేట్ వివరాలు ఆయా బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి ఏ. వెంకటలక్ష్మి, ఏపిడి లు, డివిజన్డెవలప్మెంట్ అధికారి, ఎంపిడివో లు, టెక్నికల్ అసిస్టెంట్ లు, సిసి లు తదితరులు హాజరయ్యారు.

## జక్కంపూడి రాజాకు కాపు సంఘ,నాయకులు ఘన సత్కారం



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: దివంగత మహానేత స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు అనుచరులు, రాజమండ్రి నగర కాపు సంక్షేమ సంఘ నాయకులు నేడు స్థానిక దానవైపేట లో ఉన్న జక్కంపూడి రాజా నివాసం వద్ద గజ మాలతో రాజాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా టైగర్, కార్మికుల పక్ష పాతి, దివంగత మహానేత జక్కంపూడి రామ్మోహన్ రావు అనుచరులుగా నాడు అనేక కార్యక్రమాలు నిర్వహించామని, నేడు ఆయన తనయుడు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా బాబుకు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నేడు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నేటి నుండి మేమందరం ఆయన వెన్నంటే ఉంది జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలోని కాపు సంఘీయులందరిని కలసి ఒకే తాటిపైకి తీసుకువచ్చి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్,నగర కాపుసంఘ నాయకులు వడ్డి మురళి,,వక్కపాటి మురళి,బొమ్మిశెట్టి మల్లికార్జున రావు,పురంసెట్టి ప్రసాద్ నాయుడు,,మానే దొరబాబు,చవ్వాకుల రంగనాథ్,జగదీష్, పదాల చక్రి నాయుడు,రవి,దొడ్డా పద్మనాభం,ఆకేటీ ఆడివిష్ణు మూర్తి.తదితరులు పాల్గొన్నారు

## దిశ యాప్ ను జిల్లాలోని ప్రతి మహిళకు చేరువచేసేందుకు దిశా లక్కీడ్రా కాంటెస్ట్ ను ప్రారంభించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి :ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకై ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దిశ యాప్ ను ప్రజలకు మరింత చేరువ చేయుటకు బాపట్ల జిల్లా ఎస్పీ వినూత్నమైనఆలోచనతోదిశాలక్కీ డ్రా కాంటెస్ట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రోజు దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్న మహిళలను, వారంతరంలో లక్కీ డ్రా ద్వారా 5 మందిని ఎంపిక చేసి వారికీ ఎస్పీ బహుమతులు అందజేస్తారు. లక్కీ డ్రా లో విజేతలైన వారితో మహిళపై జరుగుతున్న నేరాలు, దిశ యాప్ పై మరియు ఇతర విషయాలు గురించి ఎస్పీ స్వయంగా చర్చించే అవకాశం ఉంది. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు రక్షణ పొందేందుకు దిశ యాప్ ను గూగుల్ పే స్టోర్లో డౌన్లోడ్ చేసుకోని,ఫోన్ నెంబర్, అడ్రస్, ప్రత్యామ్నాయనెంబర్,అత్యవసరసమయంలోసంప్రదించాల్సిన కాంటాక్ట్ నెంబర్లు వంటి వివరాలతో రిజిష్టర్ చేసుకోవాలని, ఆపద సమయంలో యువతులు, మహిళలు దిశ యాప్లో ఉన్న %సారూ% బటన్ నొక్కితే ఫోన్ నెంబర్, చిరునామా, లొకేషన్ తో సహా పది సెకన్లు వాయిస్ రికార్డు అయి దిశా కమాండ్ కంట్రోల్ రూముకు కు తక్షణం సమాచారం వెళ్ళుతుందని, విపత్కర పరిస్థితుల్లో %సారూ% బటన్ నొక్కటం కుదరకపోయిన ఫోన్ను గట్టిగా అటూ ఇటూ ఊపినా, పోలీసులకుసందేశంచేరిపోతుందని, తద్వారా పోలీస్ లు వెనువెంటనే సహాయం అందిస్తారని తెలియచేసినారు. ఒకవేళ బాధిత మహిళ ఫోనుకు స్పందించకపోతే పోలీసు వాహనంలో ఉన్న జీపీఎస్ ట్రాకింగ్ద్వారా బాదితులు ఉన్న లొకేషనుకు పోలీసులు చేరుకుంటారని తెలియచేసినారు. అంతేకాక దిశ యాప్లో 100, 112 వంటి అత్యవసర నెంబర్లతో పాటు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులు, మెటర్నిటీ సెంటర్లు, బ్లడ్ బ్యాంకులు, ట్రామా కేర్ సెంటర్లు,మెడికల్షాపులవివరాలుంటాయని తెలియచేసినారు. దిశ యాప్ ను జిల్లాలోని మారుమూల గ్రామాలలో ఉన్న ప్రతి మహిళ కూడా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో లక్కీ డ్రా కాంటెస్ట్ ను ప్రారంభిస్తున్నామని ఎస్పి తెలియచేసినారు.

## తెదేపా ముస్లిం సెల్ ఉపాధ్యక్షునిగా నౌషాద్



భీమవరం, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ విభాగ ఉపాధ్యక్షునిగా భీమవరం పట్టణానికి చెందిన మహ్మద్ అల్లాఉద్దీన్ నౌషాద్ నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెంనాయుడు నియామక ఉత్తర్వులను జిల్లాపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి శనివారం అధికారికంగా ప్రకటించారు. నౌషాద్ గతంలో రెండుసార్లు టిడిపి కౌన్సిలర్ గాను, జిల్లా ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శిగానూ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడుగా సేవలను అందించారు. ఈ సందర్భంగా తనకు ఉపాధ్యక్షునిగా పదవిని ఇచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఎ షరీఫ్, జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులకు నౌషాద్ తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## 3200 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసి, 221 లీటర్ల నాటుసారా స్వాదినం చేసుకున్న ఎస్ఈబి అధికారులు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ శ్ర ఐశ్వర్య రస్తోగి, ఆదేశాల ప్రకారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో మరియు పోలీసు అధికారులు కలసి బృందాలుగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు, జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలలో అక్రమంగా నాటు సారా తయారీ స్థావరాలపై (సారా బట్టి) ఆకస్మిక దాడి నిర్వహించి, 221 లీటర్ల నాటు సారాను, సారా తయారికి ఉపయోగించు అల్యూమినియం పాత్రలను స్వాధీనపరచుకొని, సారా తయారీ చేయుటకు నిల్వ ఉంచిన 3200 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసి నాటుసారా తయారు చేయు వ్యక్తి పై కేసు నమోదు చేశారు.

## గోదావరి నదికి ఇచ్చే హారతి గురించి వినతి పత్రం




రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: చారిత్రాత్మక రాజమహేంద్రవరం నగరంలోని గోదావరి పుష్కరాల రేవు దగ్గర గోదావరి నదికి బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య హారతి ఇచ్చుచున్నారు అని చెబుతూ గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు మరియు బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ వారు కలిసి ఉమ్మడిగా గోదావరి నదికి హారతి ఇచ్చేవారని, కొంతకాలం క్రితం ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు నిధులు లేవనే కారణంతో ఈ గోదావరి నది హారతి కార్యక్రమం నుండి వైదొలిగారు. అప్పటినుండి బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ వారు ఈ గోదావరి నదికి హారతి ని కొనసాగిస్తున్నారు. ఈ మధ్యనే బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.ఎస్.ఎన్. కుమార్ కాలం చేశారని చెబుతూ అందువలన బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ వారు గోదావరి నదికి హారతి కొనసాగించే పరిస్థితి లేదు చెబుతూ పవిత్ర గోదావరి నదికి హారతి మొదలు పెట్టినప్పుడు ప్రతి పౌర్ణమి రోజున మాత్రమే గోదావరి నది కి హారతి ఇచ్చేవారు అని అందువలన రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితి తరపున ప్రతి శనివారం, ప్రతి ఆదివారము మరియు పండుగరోజులలో గోదావరి నదికి హారతి ఇచ్చుటకు రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితికి అనుమతి ఇప్పించ వలసినదిగా విశ్వేశ్వరరెడ్డి ఆ వినతిపత్రంలో కలెక్టర్ ని కోరినారు.

## రాజమహేంద్రవరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుదాం...



రాజమహేంద్రవరం: సిటీ ప్రజాపాలన ప్రతినిధి:నూతన తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కేంద్రమైన "రాజమహేంద్రవరాన్ని" స్వచ్ఛనగరంగా తీర్చి దిద్దేందికు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టరు డా. కె. మాధవీలత అన్నారు. శనివారం ఉదయం స్థానిక వై. జంక్షన్ వద్ద ఎన్జీఓలు, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి లాలాచెరువు వరకు చేపట్టిన స్వచ్ఛ సంకల్పం, శ్రమ దానం కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె. మాధవీలత, నగరపాలక సంస్థ కమీషనరు కె. దినేష్ కుమార్ ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు డా.మాధవీలత మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన జిల్లాలో ప్రధాన కేంద్రమైన రాజమహేంద్రవరం నగరానికి సాంస్కృతిక నగరంగా మంచి పేరు ఉందన్నారు. మన జిల్లాలో ఉన్న ఏకైక పెద్దనగరం అన్నారు. కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించాలని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దేందుకు ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్ఎంసి, ఇతరశాఖల అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ది హార్ట్ బీట్ ఆఫ్ ట్రిపుల్ ఆర్ విన్నారా?




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలిసారి కలిసి నటించిన సంచలన మల్టీస్టారర్ మూవీ ట్రిపుల్ ఆర్. మార్చి 25న అత్యంత భారీ స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలైన ఈ చిత్రం దేశ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించింది. దిగ్రేట్ లెజెండరీ ఫ్రీడమ్ ఫైటర్స్ అల్లూరి సీతారామరాజు కొమురం భీం ల ఫిక్షనల్ స్టోరీని మరింత ప్రభావ వంతంగా దర్శకుడు రాజమౌళి తెరపై ఆవిష్కరించిన తీరు ప్రతీ ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుంది. 1920 నేపథ్యంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటం నేపథ్యంలో ఇద్దరు యోధుల కథగా ఈ చిత్రాన్ని రాజమౌళి తెరకెక్కించారు. మార్చి 25న అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపించి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. పాన్ ఇండియా వైడ్ గా భారీ వసూళ్లని రాబట్టడమే కాకుండా దక్షిణాది సినిమాల విజయ పరంపరని కొనసాగించింది. హిందీ వెర్షన్ బాలీవుడ్ లో వసూళ్ల పరంగా రికార్డులు సృష్టించింది. దాదాపు అక్కడ రెండు వందల కోట్లకు మించి వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇప్పటికే పలు రికార్డుల్ని సమం చేసిన ఈ చిత్రం వసూళ్ల పరంగా ప్రపంచ వ్యాప్తంగా రికార్డులు నమోదు చేసింది. ఇప్పటి వరకు ఐదు బాషల్లో కలిపి ట్రిపుల్ ఆర్ 1100 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. ఈ మూవీ విడుదలై నెలరోజులు దాటినా ఇప్పటికీ అదే జోరుని చూపిస్తూ బాక్సాఫీస్ వద్ద వసూళ్లని రాబడుతోంది. కేజీఎఫ్ 2 రిలీజ్ తరువాత ట్రిపుల్ ఆర్ జోరు బాక్సాఫీస్ వద్ద కొంత దగ్గినప్పటికి క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని తెలుస్తోంది. ఇదిలా వుంటే ఈ చిత్రానికి కీరవాణి అందించిన పాటు నేపథ్య సంగీతం ఆయువు పట్టుగా నిలిచిన విషయం తెలిసిందే. రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సీన్ అరెస్ట్ సన్నివేశాలుఎన్టీఆర్ పరిచయ సీన్.. పులిఫైట్.. ఆ తరువాత ట్రైన్ బ్రిడ్జిపై కూలిపోతున్న సందర్భంగా హీరోలిద్దరిపై చిత్రీకరించిన సీన్ నేపథ్యంలో వచ్చే బ్యాగ్రౌండ్ స్కోర్.. ప్రీ ఇంటర్వెల్ బ్యాంగ్ లో ఎన్టీఆర్ ఎనిమల్స్ వ్యాన్ తో బ్రిటీష్ కోటపై ఎదురుదాడికి దిగిన సన్నివేశాలు.. చరణ్ ఎన్టీఆర్ ... మధ్య ఫైట్.. ప్రీ క్లైమాక్స్ లో ఎన్టీఆర్ ని తప్పించే క్రమంలో వచ్చే సన్నివేశాలు.. క్లైమాక్స్ లో చరణ్ ని సీతారామరాజు గెటప్ లో చూపించిన సన్నివేశాల్లో వచ్చే నేపథ్యం.. ఇలా కీరవాణి అందించిన ప్రతీ బీజీఎమ్ ట్రిపుల్ ఆర్ ని హై స్టండర్డ్స్ లో నిలబెట్టి సినిమాకు ప్రధాన హార్ట్ బీట్ గా నిలిచింది.

## సర్కారు వారి పాట" లో ఈ కీలక ఎలిమెంట్ కూడా..!



మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు పరశురాం పెట్ల కాంబోలో తెరకెక్కించిన లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. మహేష్ అభిమానులు అయితే అంచనాలు ఈ సినిమాపై పెట్టుకోగా మేకర్స్ కూడా ఈ సినిమా హైప్ ని ఎక్కడా తగ్గించకుండా సాలిడ్ ప్రమోషన్స్ చేస్తూ రిలీజ్ కి ఇంకా కొంచెం సమయం ఉన్నా ఆల్రెడీ గట్టి ప్రమోషన్ లను స్టార్ట్ చేశారు. మరి ఇదిలా ఉండగా ఈ సినిమాపై ఇపుడు సమయం దగ్గర పడుతున్న కొద్దీ మరిన్ని ఆసక్తికర డీటెయిల్స్ తెలుస్తున్నాయి. అలా లేటెస్ట్ గా ఈ సినిమాలో మంచి యాక్షన్, హ్యూమర్ అలాగే ఇతర ఎలిమెంట్స్ తో పాటుగా మరి కీలక ఎలిమెంట్ ఓ చిన్నపాటి సందేశం కూడా ఉంటుందట. ఇంతకు ముందు సినిమాల్లో కూడా మహేష్ మంచి సందేశాలను ఇచ్చే ప్రయత్నం చేసారు మరి అది ఈ సినిమాతో కూడా కొనసాగినట్టు ఉందని చెప్పాలి. మరి అదేంటో తెలియాలి అంటే ఈ మే 12వరకు ఆగక తప్పదు.

# 'ఆచార్య' థియేటర్ లో రియల్ హీరోకు పాలాభిషేకం



మెగాస్టార్ చిరంజీవి మెగా పవర్ స్టార్ రామ్ చరన్ తొలిసారి కలిసి నటించిన చిత్రం 'ఆచార్య' ఈ శుక్రవారం ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకొచ్చింది. దాదాపు చిరు నుంచి సినిమా వచ్చి దాదాపు రెండేళ్లు అవుతుండటంతో 'ఆచార్య'పై ఫ్యాన్స్ భారీ ఎక్స్పెక్టేషన్స్ పెట్టుకున్నారు. పైగా ఈ చిత్రంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించడం వరుస సూపర్ హిట్ లతో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న కొరటాల శివ నుంచి దాదాపు నాలుగేళ్ల విరామం తరువాత వస్తున్న సినిమా కావడంతో సహజంగానే అభిమానుల్లో ఇటు ప్రేక్షకుల్లో 'ఆచార్య'పై అంచనాలు ఏర్పడ్డాయి. భారీ అంచనాల మధ్య మొత్తానికి ఈ శుక్రవారం ఏప్రిల్ 29న 'ఆచార్య' ప్రేక్షకుల ముందుకొచ్చింది. చాలా ఆసక్తిగా ఎదురుచూసిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో మాత్రం ప్రేక్షకులతో పాటు అభిమానుల్ని ఆకట్టుకోలేకపోతోంది. దీంతో ఫ్యాన్స్ ఈ మూవీ విషయంలో చాలా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారట. ఇదిలా వుంటే ఈ చిత్రంలో విలన్ గా కీలక పాత్రలో నటించారు రియల్ హీరో సోను సూద్. ఆయన కటౌట్ లకు 'ఆచార్య' థియేటర్ల వద్ద అభిమానులు పాలాభిషేకం చేస్తుండటం విశేషం. కోవిడ్ టైమ్ లో ప్రత్యక్ష దైవంగా నిలిచారు సోను సూద్. ప్రభుత్వాలు చేతులెత్తేస్తే దేశ వ్యాప్తంగా ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా క్షణాల్లో తీరుస్తూ ఆదర్శంగా నిలిచారు. కరోనా మహమ్మారి ప్రబలుతూ జన జీవితాన్ని అస్థావ్యస్తంగా మారుస్తూ కబలిస్తుంటే మధ్య తరగతి ఆ దిగువ తరగతి ప్రజలు ఆహా కారాలు చేశారు. ప్రభుత్వాలు చేతలు ఎత్తేయడంతో రంగంలోకి దిగిన సోనుసూద్ అన్నీ తానై ముందుండి ఆపద అన్న ప్రతీ ఒక్కరికి అండగా నిలిచి రియల్ హీరో అనిపించుకున్నారు. దేశ వ్యాప్తంగా వున్న వలస కూలీకు దేవుడిగా మారి వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చారు అంతే కాకుండా భువనేశ్వర్ కు ప్రత్యేకంగా ఓ ఫ్లైట్ నే ఏర్పాటు చేసి మహిళా కార్మికుల్ని ఇంటికి చేర్చి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. దీంతో సోనూ సూద్ ఒక్కసారిగా నేషన్ వైడ్ గా రియల్ హీరోగా మారిపోయారు. సోనూ సహాయం పొందిన వారు.. పొందని వారు కూడా ఆయనకు జే జేలు కొడుతూ గుడులు కట్టడం విశేషం. ఇదిలా వుంటే తాజాగా 'ఆచార్య' మూవీ రిలీజ్ కావడంతో ఈ చిత్రంలో విలన్ గా నటించిన సోనూ సూద్ కటౌట్ కు హైదరాబాద్ శాంతి థియేటర్ అభిమానులు పాలాభిషేకం చేశారు. ఇందు కోసం భారీ కటౌట్ ని ఏర్పాటు చేసిన అభిమానులు అనంతరం ఆ కటౌట్ కు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో పరస్తుతం నెట్టింట వైరల్ గా మారి సందడి చేస్తోంది. ప్రస్తుతం సోను సూద్ తమిళంలో 'తమిళరసన్' హిందీలో పృథ్వీరాజ్ ఫతే చిత్రాల్లో నటిస్తున్నారు.

# స్టార్ సింగర్ మృతితో ఇండస్ట్రీ లో విషాదం



సినీ ప్రేమికులకు మరియు సంగీత ప్రియులకు మరో చేదు వార్త. బాలీవుడ్ స్టార్ పాప్ సింగర్ తర్సామీ సింగ్ సైనీ అనారోగ్యంతో కన్ను మూశారు. జానీ జీ గా దేశ వ్యాప్తంగా పాప్ ప్రియులకు సుపరిచితుడు అయిన తర్సామీ సింగ్ సైనీ ఎన్నో సినిమా లకు తన గాత్రం అందించాడు. అలాంటి జానీ జీ మృతి పట్ల అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయన గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లుగా కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. ప్రస్తుతం యూకే లో ఉన్న ఆయన అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందారు. చాలా కాలంగా హెర్నియా సమస్యతో జానీ జీ బాధ పడుతున్నారట. ఆ విషయం ను గతంలోనే కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆ హెర్నియాకు ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఆపరేషన్ చేయాలనుకున్న సమయంలో కరోనా బారిన ఆయన పడ్డారు. దాంతో ఆపరేషన్ కాస్త ఆలస్యం అయ్యింది. ఆ ఆపరేషన్ ఆలస్యం అవ్వడం వల్లే జానీ జీ మృతి చెంది ఉంటారు అనేది బాలీవుడ్ వర్గాల వారి అభిప్రాయం. అయితే ఇప్పటి వరకు జానీ జీ మృతికి కారణం ఏంటీ అనే విషయం లో అధికారిక స్పష్టత మాత్రం కరువయ్యింది. డోంట్ స్టాప్ డ్రీమింగ్ మరియు సాంబార్ సల్సా సినిమాలతో గాయకుడిగా జానీ జీ ప్రేక్షకులకు సింగర్ గా పరిచయం అయ్యాడు. కోయి మిల్ గయా.. రేస్ వంటి సినిమాలు ఆయన్ను స్టార్ గా నిలిపాయి. 1989 లో హిట్ ది డేక్ ఆల్బమ్ తో ఈయన జాతీయ స్థాయిలో గుర్తింపును దక్కించుకున్నారు. యూకే లో ఎంతో మంది సంగీత కళాకారులతో కలిసి ఈయన ప్రదర్శణ లు ఇచ్చే వారు. ఎన్నో సూపర్ హిట్ ఆల్బం లకు తన గాత్రంను ఇచ్చారు. అలాంటి గొప్ప సింగర్ ను కోల్పోవడంతో ఇండస్ట్రీ ప్రముఖులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.

# దిల్ రాజుకు గట్టి పోటీ ఇచ్చాడు కానీ..



ఎప్పుడూ ఒక్కరిదే ఆధిపత్యం అయితే మోనోపలి సమస్య తలెత్తడం ఖాయం. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూషన్ విషయంలోనూ గత కొన్నేళ్లుగా ఇదే జరుగుతోందా? అంటే ఇండస్ట్రీ వర్గాలు అవుననే చెబుతున్నాయి. నైజాం లో ఏ స్టార్ హీరో సినిమా విడుదల కావాలన్నా దాని వెనక స్టార్ ప్రొడ్యూసర్ డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు వుండాల్సిందే. ఆయన లేకుండా ఇక్కడ ఏ స్టార్ సినిమా థియేటర్లలకు రావడం లేదు. అంతగా మోనోపలి చేస్తున్నారాయన. ఇది గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. దాన్ని బ్రేక్ చేయాలనే సదుద్దేశ్యంతో రంగంలోకి దిగారు వరంగల్ శ్రీను. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన వరంగల్ శ్రీను అంచలంచెలుగా ఎదురుగుతూ నైజాం డిస్ట్రిబ్యూషన్ రంగంలో పాపులారిటీని సొంతం చేసుకుని ప్రకంపణలు సృష్టిస్తున్నారు. గత కొంత కాలంగా పోటీ లేకుండా దిల్ రాజు భారీ చిత్రాలని విడుదల చేస్తూ వచ్చారు. అయితే అతనికి నైజాం రీజియన్ లో గట్టిని ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాడు వరంగల్ శ్రీను. మాస్ మహారాజా రవితేజ నటించిన హై వోల్టేజ్ మూవీ 'క్రాక్' చిత్రంతో ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించారు. ఈ సినిమా 2021 జనవరి 9న విడుదలైం. దీని తరువాత వెంటనే అంటే నాలుగు రోజుల వ్యవధిలో విజయ్ హీరోగా నటించిన డబ్బింగ్ మూవీ 'మాస్టర్'ని రిలీజ్ చేశారు. ఈ సినిమా కోసం 'క్రాక్' థియేటర్లని చాలా వరకు తొలగించడంతో అసలు రచ్చ మొదలైంది. ఈ సమయంలో గట్టిగా వాదించి వార్తల్లో నిలిచారు వరంగల్ శ్రీను. ఈ సినిమా నైజాం డిస్ట్రి బ్యూషన్ రంగంలో ఏర్పడిన వార్ ని బహిర్గతం చేసింది. ఇక్కడి నుంచే డిస్ట్రిబ్యూటర్ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి తెరలేపింది. ఆ తరువాత దిల్ రాజుకు పోటీగా చాలా సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేసిన వరంగల్ శ్రీను తాజాగా మెగాస్టార్ చిరంజీవి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొలి సారి కలిసి నటించిన 'ఆచార్య' మూవీ నైజాం ఏరియా డిస్ట్రిబ్యూషన్ హక్కుల్ని అత్యంత బారీ మొత్తానికి దిల్ రాజుకు ఎదురెల్లి మరీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా నైజాం హక్కుల కోసం వరంగల్ శ్రీను పెట్టిన మొత్తం 42 కోట్లు. ఇది నైజాం డిస్ట్రిబ్యూషన్ చరిత్రలోనే అత్యధికం కావడంతో ఇది హాట్ టాపిక్ గా మారింది. దిల్ రాజుపై రివేంజ్ కోసం గట్టిగానే ప్రయత్నించిన వరంగల్ శ్రీను సినిమా ఫలితం తారుమారు కావడంతో ఇప్పడు తీవ్ర ఇబ్బందుల్లో ఇరుక్కున్నట్టుగా చెబుతున్నారు. భారీ అంచనాలతో విడుదలైన 'ఆచార్య' ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోవడంతో ఫ్యాన్స్ నిరంతా్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ సినిమా కారణంగా వరంగల్ శ్రీను 50 శాతం నష్టాలని చవిచూడాల్సి వచ్చేలా వుందని ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. నష్టపోయినా సరే దిల్ రాజుని నైజాంలో కట్టడి చేయాలన్న వరంగల్ శ్రీను పట్టుదలని అబినందించాల్సిందే అంటున్నారు ఇండస్ట్రీ జనం. ఈ నష్టాల నుంచి కోలుకుని వరంగల్ శ్రీను మళ్లీ పుంజుకోవాలని మరిన్ని భారీ చిత్రాలని నైజాం రీజియన్ లో డిస్ట్రిబ్యూట్ చేయాలని అంతా అంటున్నారు.

## వీరమల్లు" పై స్పెషల్ అప్డేట్ ఇచ్చిన లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ భారీ సినిమా "హరిహర వీరమల్లు" కోసం అందరికీ తెలిసిందే. విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న హై ఆక్టేన్ పీరియాడిక్ యాక్షన్ డ్రామా బ్యాలన్స్ షూట్ ని దశల వారీగా పూర్తి చేసుకుంటుంది. అయితే ఈ సినిమాకి గాను లెజెండరీ సంగీత దర్శకులు ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. మరి ఇప్పుడు ఈ సినిమాపై కీరవాణి పవన్ అభిమానులకి ఇంట్రెస్టింగ్ క్రేజీ అప్డేట్ ని అందించారు. హరిహర వీరమల్లు లో ఒక స్పెషల్ లవ్ సాంగ్ ఉందని దానికి గాను సాహిత్య రచయిత రామ జోగయ్య శాస్త్రి చాలా కష్టపడుతున్నారని ఇంట్రెస్టిండీ డీటెయిల్ ని అందించారు. దీనితో ఈ సినిమాలో పవన్ మరియు నిధి ల మధ్య ఒక లవ్ సాంగ్ కన్ఫర్మ్ అయ్యిపోయింది అని పవన్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com